# ప్రజా తపన

prajathapana.com

News that matters




సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానం గా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 | సంచిక: 199 | శుక్రవారం 15 సెప్టెంబర్ 2023 | మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో | పేజీలు :08 | ధర :05/-


# 2024 ఎన్నికల్లో, తెలుగుదేశం జనసేన కలిసే పోటీ

**జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు**

**రాజమండ్రి**

వచ్చే ఎన్నికల్లో , తెలుగుదేశం జనసేన కలిసే వెళ్తాయని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేసారు. గురువారం నాడు రాజమండ్రి సెంట్రల్ జైలులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అయన పరామర్శించారు. తరువాత అయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేసారు. ఏపీలో అరాచక పాలన కొనసాగుతోంది. చంద్రబాబును రిమాండ్ కు తరలించడం బాధాకరం. 2014లో బిజెపి , టీడీపీ కి మద్దతు ఇవ్వడానికి ముఖ్య కారణం విడిపోయిన ఆంధ్రప్రదేశ్ కు అనుభవం ఉన్న నాయకుడు కావాలనే. ప్రత్యేక హోదాకు బదులు ప్రత్యేక ప్యాకేజీ తీసుకోవడం వల్లే గతంలో నేను చంద్రబాబుతో విభేదించాను. వ్యక్తిగతంగా చంద్రబాబు సమర్థత నాకు తెలుసు. జగన్ ఆర్థిక నేరాలు చేసిన వ్యక్తి. జగన్ దేశం విడిపోవాలంటే కోర్టు పర్మిషన్ తీసుకోవాలి. అడుగడుగునా చట్టాలు ఉల్లంఘిస్తున్న జగన్. రాష్ట్రంలో అసలు అభివృద్ధి ఉందా? ఉపాధి అవకాశాలు వచ్చాయా? మద్యపాన నిషేధం జరిగిందా? సిపిఎస్ రద్దు చేశారా? ప్రజాస్వామ్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరు ప్రశ్నించకూడదా ? వైసిపి వ్యతిరేక ఓట్లు చీలనివ్వనని అన్నారు. వివేక హత్య కేసులో అన్ని వేళ్ళు జగన్ వైపే. ముంద్రాపోర్టో హెరాయిన్ పట్టుకుంటే దాని మూలాలు ఏపీ లోనివే. అందరూ పొలిటికల్ గేమ్ ఆడితే రాష్ట్రం అభివృద్ధి చెందదు. ఎవరు చట్టానికి అతీతులు కాదు. చంద్రబాబుని రాజకీయ ప్రతీకారంతోనే అరెస్ట్ చేశారు. 2024లో టిడిపి బిజెపి జనసేన కలిసి వెళ్లాలని నా అభిప్రాయం. నేను ఎన్డీయే లో ఉన్నా. వైసిపి దౌర్జన్యాన్ని సమిష్టిగా ఎదుర్కోవాలి. అందుకోసం విడివిడిగా పోటీ చేస్తే కుదరదు. ఇన్నాళ్లు కలిసి వెళ్తే బాగుంటుందని చెప్పేవాణ్ణి. కానీ ఈరోజు నిర్ణయం తీసుకున్నా. వచ్చే ఎన్నికల్లో జనసేన టిడిపి కలిసి వెళ్తాయని స్పష్టతనిచ్చారు.

**పోలీసులను అడ్డం పెట్టుకుని నీచ రాజకీయాలకు పాల్పడుతున్నజగన్**

**నిజంగా జగన్ యుద్ధమే కోరుకుంటే తాము సిద్ధం**

**జగన్ కుదమ్ముంటే ఒక ప్రెస్‌మీట్ పెట్టాలి**

**పవన్ కళ్యాణ్ డిమాండ్**

ఏపీ సీఎం జగన్‌పై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. ఏపీలో యుద్ధ వాతావరణం క్రియేట్ చేయాలని జగన్ భావిస్తున్నాడని.. నిజంగా జగన్ యుద్ధమే కోరుకుంటే తాము సిద్ధంగా ఉన్నామని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. మాజీ సీఎం చంద్రబాబును అరెస్ట్ చేసిన విధానం, తనను తెలంగాణ బోర్డర్‌లో అడ్డుకున్న విధానం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని.. పోలీసులను అడ్డం పెట్టుకుని జగన్ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నాడ నిజంగా జగన్ యుద్ధమే కోరుకుంటే తాము సిద్ధంగా ని పవన్ ఆరోపించారు. అటు గత నాలుగున్నరేళ్లలో జగన్ ఒక్క ప్రెస్‌మీట్ కూడా పెట్టలేదని.. దమ్ముంటే ఒక ప్రెస్‌మీట్ పెట్టాలని సాక్షి మీడియా సహా



జర్నలిస్టు మిత్రులు అడగాలని పవన్ కళ్యాణ్ సూచించారు. ఎంతసేపు చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్, బాలకృష్ణలను ప్రశ్నలు అడగటం కాదని.. సాక్షి యజమానిని కూడా ప్రశ్నించాలని ఎద్దేవా చేశారు. ఏపీలో అరాచక పాలన

02

## 200 మందికిపైగా ప్రయాణికులతో వెళ్తు సముద్రంలో చిక్కుకుపోయిన షిప్



**న్యూ డిల్లీ సెప్టెంబర్ 14**

200 మందికిపైగా ప్రయాణికులతో వెళ్తున్న ఓ విలాసవంతమైన క్రూయిజ్ షిప్ సముద్రంలో చిక్కుకుపోయింది. ప్రముఖ వార్తా సంస్థ ఇండిపెండెంట్ నివేదిక ప్రకారం.. మూడు వారాల ట్రిప్ కోసం ఈ నెల 1న బయలుదేరిన నౌక 22న తిరిగి పోర్టుకు చేరుకోవాల్సి ఉంది. అయితే, గ్రీన్‌ల్యాండ్ రాజధాని నుక్ కు 850 మైళ్ల దూరంలో సోమవారం మధ్యాహ్నం ఈ నౌక సముద్రంలో చిక్కుకుపోయినట్లు తెలిపింది. ప్రస్తుతం నౌకలోని ప్రయాణికులు, సిబ్బందితో కలిసి 206 మంది ఉన్నారని.. అందరూ క్షేమంగా ఉన్నట్టు వెల్లడించింది. రెస్క్యూ షిప్ శుక్రవారం వరకు అక్కడకి చేరుకునే పరిస్థితి లేదని పేర్కొంది. మరోవైపు ఈ ట్రిప్ కోసం షిప్ యాజమాన్యం ఒక్కో ప్రయాణికుడి నుంచి దాదాపు రూ. 27 లక్షలు (33 వేల డాలర్లు) వసూలు చేశారు.ప్రస్తుతం నౌకలోని వారంతా క్షేమంగా ఉన్నట్లు షిప్ ఆపరేటర్ తెలిపారు. షిప్‌లో ప్రయాణికులకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఉన్నాయని వెల్లడించారు. అయితే ప్రయాణికుల్లో కొందరికి కరోనా వైరస్ పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు తెలిపారు. దీంతో కాస్త ఆందోళన వ్యక్తమవుతోందని పేర్కొన్నారు. ప్రస్తుతం పాజిటివ్‌గా తేలిన వారిని ఓ గదిలో ఉంచి వైద్యం అందిస్తున్నట్లు వివరించారు.

## సీఎం జగన్ అరాచకాలు సృష్టిస్తున్నారు

**ఎంతో మందిని అన్యాయంగా వైసీపీ నేతలు చంపేశారు**

**వైసీపీ నేతలు ఎన్ని దౌర్జన్యాలు చేసినా కేసులు ఉండవు**

**నారా లోకేష్**

**రాజమండ్రి**

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాజమండ్రి జైలు ముందు మీడియాతో మాట్లాడారు. సీఎం జగన్ అరాచకాలు సృష్టిస్తున్నారు. ఎంతో మందిని అన్యాయంగా వైసీపీ నేతలు చంపేశారు. వైసీపీ నేతలు ఎన్ని దౌర్జన్యాలు చేసినా కేసులు ఉండవని అన్నారు. పవన్ అమరావతి వస్తుంటే అడ్డుకున్నారు. పవన్ మంగళగిరి ఆఫీస్ కు వెళ్తే తప్పేముంది . విపక్షాల సభలను అడ్డుకోవడమే వైసీపీ పని. భీమవరంలో యువగళం పాదయాత్ర జరుగుతుంటే రాళ్ల దాడి చేశారు. చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లారు.

02





## దుమారం రేపుతున్న లూథ్రా ట్వీట్

**విజయవాడ, సెప్టెంబర్ 14**

చంద్రబాబు తరపున వాదిస్తున్న లాయర్ సిద్ధార్థ లూథ్రా వరుస ట్వీట్లు.. ఏపీ రాజకీయాల్లో దుమారం రేపుతున్నాయి. సూక్తులు వల్లిస్తూ.. ఆయన చేస్తున్న ట్వీట్లు రెచ్చగొట్టేలా ఉన్నాయన్న విమర్శలు వస్తున్నాయి. తాజాగా ఆయన మరో ట్వీట్ చేశారు. ప్రపంచంలో తమకు ఎదురవుతున్న అవమానాలను, అపహాస్యాన్ని పట్టించుకోవద్దన్న.. స్వామి వివేకానంద వ్యాఖ్యలను ఆ ట్వీట్‌లో ప్రస్తావించారు. చంద్రబాబు కేసును వాదిస్తున్న సమయంలో సిద్ధార్థ లూథ్రా చేస్తున్న ట్వీట్ల వెనక అర్థం ఏంటి..? ఏ కారణంతో ఆయన అలాంటి సూక్తులు చెప్తున్నారు..? అన్నదానిపై చర్చ జరుగుతోంది.స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ అయ్యి.. రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్నారు. ఈ కేసులో చంద్రబాబు తరపున వాదిస్తున్నారు సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో చంద్రబాబు పాత్రే లేదని విజయవాడ ఏసీబీ కోర్టులో

02

## ఉగ్రస్థావరాలను చుట్టుముట్టిన భారత సైనికులు

**శ్రీనగర్, సెప్టెంబర్ 14**

జమ్మూ కశ్మీర్ లోని అనంత్‌నాగ్‌లో జరిగిన ఉగ్రవాదులు దాడుల్లో ముగ్గురు ఆర్మీ అధికారులు ప్రాణాలు కోల్పోయారు. ఆర్మీ ఎదురు కాల్పులు చేస్తున్న క్రమంలో ఆర్మీ కల్నల్ మన్‌ప్రీత్ సింగ్, మేజర్ ఆశిష్ ధోన్‌చక్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ హుమాయున్ భట్ లు అమరులయ్యారు. లష్కరే తోయిబాకు చెందిన షాడో గ్రూప్ రెసిస్టెన్స్ ఫ్రంట్ ఈ దాడి చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ దాడికి ప్రతీకారం తీర్చుకునేందుకు సిద్ధమైంది ఇండియన్ ఆర్మీ. అనంత్‌నాగ్‌లోని ఉగ్రస్థావరాలపై దాడులు మొదలు



02

# 2024 ఎన్నికల్లో, తెలుగుదేశం జనసేన కలిసే పోటీ

(మొదటిపేజీ తరువాయి)

సాగుతోందని.. ఇచ్చిన హామీలు నెరవేర్చని నాయకుడు జగన్ అని పవన్ కళ్యాణ్ విమర్శలు చేశారు. మద్యపాన నిషేధం అని చెప్పి దొంగ హామీ ఇచ్చారని.. ఈరోజు మద్యంలో వచ్చే ఆదాయంలో మూడో వంతు వైసీపీ నేతల జేబుల్లోకి వెళ్తున్నాయని ఆరోపించారు. ఇసుక, మైనింగ్‌ను అడ్డం పెట్టుకుని వైసీపీ నేతలు అక్రమాలకు పాల్పడుతున్నారని పవన్ అన్నారు. దేశానికి బలమైన నాయకుడు కావాలని 2014లో మోదీకి మద్దతు ఇచ్చానని.. అలాగే రాజధాని లేని రాష్ట్రానికి అనుభవం ఉన్న నాయకుడు అవసరం కాబట్టి చంద్రబాబుకు మద్దతు ఇచ్చినట్లు పవన్ కళ్యాణ్ వివరించారు. ప్రత్యే?క హోదాకు సంబంధించి విభేదాలు రావడం వల్లే 2019లో టీడీపీతో కలవలేదన్నారు. కానీ ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తాయని పవన్ కళ్యాణ్ అధికారికంగా ఈరోజు ప్రకటించారు. చంద్రబాబు అరెస్ట్ వెనుక బీజేపీ లేదని కూడా స్పష్టం చేశారు.మరోవైపు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు హస్తం ఎలా ఉంటుందని.. ఆయన ఏమైనా సంతకాలు పెట్టారా.. సంతకాలు పెడితే ఆధారాలు చూపాలని సీఐడీ అధికారులకు పవన్ కళ్యాణ్ సవాల్ విసిరారు. ప్రతిపక్ష నేతలను వేధిస్తున్న అధికారులు, వైసీపీ నేతలు ఒక్క విషయం గుర్తుపెట్టుకోవాలని.. సొంత అమ్మ, చెల్లిని పక్కన పెట్టి.. బాబాయ్ హత్య చేసిన వ్యక్తికి మీరెంత అని ఆలోచించుకోవాలని పవన్ కళ్యాణ్ సూచించారు.

అందరూ పొలిటికల్ గేమ్ ఆడితే రాష్ట్ర సర్వనాశనం అవుతుంది. ప్రతి వీధిలో ఘర్షణలు కనిపిస్తాయి. మా నాయకులు నిరసన తెలిపినందుకు హత్యానేరం మోపారు. చంద్రబాబుపై మోపిన నేరం కూడా రాజకీయ కక్ష. దీన్ని సంపూర్ణంగా ఖండిస్తున్నాం. ఇవాళ్టి భేటీ చాలా కీలకమైంది. దేశం బయటకు వెళ్లాలంటే ఈ నేరస్తుడు కోర్టు పరిమిషన్ తీసుకోవాలి. ఆయన అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాజ్యాంగ ఉల్లంఘనలు చేస్తున్నారు. దేశ చట్టాలను కూడా ఖాతరు చేయడం లేదు. అందర్నీ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. వాలంటీర్‌తో డేటా చౌర్యం చేస్తూ చట్టాలు ఉల్లంఘిస్తున్న వ్యక్తి ఇలాంటి ఆరోపణలు చేస్తుంటే ఆశ్చర్యంగా ఉంటుంది. పోనీ రాష్ట్రంలో అభివృద్ధి మైనా ఉందా.. ఇచ్చిన హామీలు ఏమైనా నలిబెట్టుకున్నారు. సీపీఎస్ రద్దు చేస్తానన్న వ్యక్తి చేశాడా. లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న వ్యక్తి ఉద్యోగాలు ఇచ్చారా. లిక్కర్‌లో అడ్డగోలుగా దోస్తున్నారు. లా అండ్ ఆర్డర్ పరిస్థితి కూడా బాగాలేదు. ప్రజాస్వామ్యంలో ఒక అభిప్రాయం చెప్తే దాన్ని ప్రతిఘటించకూడదంటే ఎలా... నా లాంటి వాడిని రాష్ట్ర సరిహద్దుల్లో ఆపేస్తామంటే ఎలా... రోడ్డుపై తిరగకూడదు.. ఎవరూ చేతులు చూపకూడదు.. బండిలో ఉండి బయటకు రాకూడదు అంటే ఎలా.. బ్యాంకులో సిబ్బంది చేసిన తప్పునకు బ్యాంకు మేనేజర్‌ని తప్పుబడుతామా? ప్రతి విషయాన్ని సీఎంకి లిక్ చేస్తామా. గతంలో దీన్ని గుజరాత్ లాంటి రాష్ట్రంలో కూడా అమలు చేశారు.
సైబరాబాద్ సంపూర్ణమైన సిటీ నిర్మించిన వ్యక్తికి 300 కోట్ల రూపాయల స్కామ్‌ను చుట్టి ఇలా జైల్లో పెట్టడం బాధకలిగించింది. తీవ్రమైన నేరాలు ఎదుర్కొంటున్న వ్యక్తి ఇతరులపై నేరాలు మోపుతూ జైల్లో పెడుతున్నారు. నేను తీసుకునే నిర్ణయాలు చాలా మందికి బాధ కలిగిస్తాయి. 2014లో కూడా ఇలాంటివి విన్నాను. దేశానికి బలమైన నాయకుడు కావాలనే ఉద్దేశంతోనే మోదీకి అప్పట్లో మద్దతు తెలిపాను. 2019లో పాలసీ విధానంతోనే చంద్రబాబుతో విభేదించాను. నేను ఓ నిర్ణయం తీసుకుంటే వెనక్కి తిరిగి చూడను. టీడీపీ, జనసేన పొత్తు రాజమండ్రి సెంట్రల్ జైలు సాక్షిగా టీడీపీ, జనసేన పొత్తు పొడిచింది. జైలు బయట జనసేన అధినేత పవన్ కళ్యాణ్.. పొత్తును కన్ఫామ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తాయని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. తాము కలిసి వెళ్తేనే వైసీపీ దౌర్జన్యాలను ఎదుర్కోగలమని చెప్పారు. విడివిడిగా పోటీ చేస్తే ఎదుర్కోలేమని చెప్పుకొచ్చారు. వైసీపీని సమష్టిగా ఎదుర్కోవాల్సిన సమయం ఆసన్నమైంది. తాము అధికారంలోకి వచ్చాక.. వైసీపీకి మద్దతిచ్చే ఏ ఒక్కరినీ వదిలే ప్రసక్తే లేదని జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ మండిపడ్డారు. ఇది వైసీపీ నేతలు, కార్యకర్తలు గుర్తు పెట్టుకోవాలని ఫైర్ అయ్యారు.2024లో ఎన్నికల్లో జనసేన, టీడీపీ కలిసే వెళ్తాయి. తమతో కలిసొచ్చే పార్టీలను కూడా కలుపుకుని పోటీ చేస్తామని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వనని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు బాగోవాలన్నది తన ఆకాంక్ష అని చెప్పిన పవన్.. అందుకు తగ్గట్టుగా జనసేన-టీడీపీ కలిసి పని చేస్తాయన్నారు. చంద్రబాబుపై బీజేపీ కుట్ర ఉంటుంది అని తాను నమ్మట్లేదని పవన్ క్లారిటీ ఇచ్చారు. జగన్‌కు మిగిలింది ఇక 6 నెలలే అని.. ఆయన యుద్ధం కోరుకుంటే.. దానికి తాము సిద్దంగా ఉన్నామని పవన్ తెలిపారు.
తన కోనసీమ పర్యటన సమయంలో సీఎం జగన్ 2 వేల మంది క్రిమినల్స్‌ను దింపారని.. ఇంటిలిజెన్స్ అప్రమత్తంతో అలెర్ట్ అయ్యాయని పవన్ కళ్యాణ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆంధ్రప్రదేశ్ బాగుండాలన్నది తన ఆకాంక్ష అని చెప్పిన పవన్.. రాజకీయాల్లో పట్టు విడుపు ఉంటుందని.. అది రాజశేఖర్ రెడ్డిలో ఉందని చెప్పుకొచ్చారు.టీడీపీ-జనసేన కలిసి పని చేస్తాయని వెల్లడించారు. తమతో బీజేపీ కూడా కలిసి ముందుకు వస్తుందని పవన్ ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే టీడీపీ-జనసేన ఉమ్మడి కార్యాచరణను ప్రకటిస్తామని పవన్ చెప్పారు. ఇవాళే ఈ పొత్తు నిర్ణయం తీసుకున్నానని.. చంద్రబాబుతో ములాఖత్ ఏపీ రాజకీయాల్లో చాలా కీలకమైనదని పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాగా, లోకేష్, బాలకృష్ణ పక్కన నిల్చుని రాజకీయంగా మాట్లాడాల్సిన సందర్భం వస్తుందని తాను ఎప్పుడూ అనుకోలేదని చెప్పుకొచ్చారు. కానీ ఈ అవకాశాన్ని వైసీపీ, సీఎం జగనే కల్పించారంటూ పవన్ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు.40 నిమిషాలు ములాఖత్‌జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాజమండ్రి సెంట్రల్ జైలుకు వెళ్లారు.. చంద్రబాబును కలిసేందుకు జైలు లోపలికి వెళ్లారు.. అప్పటికే క్యాంపు ఆఫీసు నుంచి అక్కడికి వచ్చిన బాలకృష్ణ, లోకేష్?పవన్ కంటే ముందే జైల్లోకి వెళ్లారు..ముగ్గురూ చంద్రబాబుతో ములాఖత్‌లో ఉన్నారు. భవిష్యత్ కార్యాచరణపై ఆ నలుగురు చర్చించారు. దాదాపు 40 నిమిషాలు వీళ్లు చంద్రబాబుతో ములాఖత్‌లో ఉన్నారు. దీంతో రాజమండ్రి సెంట్రల్ జైలు దగ్గర కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు పోలీసులు. చంద్రబాబును కలిసిన తర్వాత..ముగ్గురు ప్రత్యేకంగా సమావేశమై..భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. రాజమండ్రిలో పవన్ ఫ్యాన్స్ అత్యుత్సాహం ప్రదర్శించారు. మధురపూడి గెస్ట్ హౌస్‌లో ఉన్న పవన్‌ని చూసేందుకు ఫ్యాన్స్ ఎగబడ్డారు..యువకులు కాంపౌండ్ వాల్ ఎక్కి ప్రమాదకరంగా నిల్చున్నారు. తొక్కిసలాట జరగడంతో..పవన్‌ను చూసేందుకు వచ్చిన మహిళలు ఇబ్బందులు పడ్డారు. తాము అధికారంలోకి వచ్చాక ఎవ్వరినీ వదిలిపెట్టబోమని.. జగన్‌కు ఇంకా మిగిలింది ఆరు నెలలేనని పవన్ గుర్తు చేశారు. చంద్రబాబుతో విభేదాలు ఉన్నా.. అభిప్రాయ భేదాలు ఉన్నా అవి పాలనపరమైన విషయాల వరకే పరిమితం అని పవన్ కళ్యాణ్ అన్నారు.
అయన వెంట టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ వున్నారు.

## సీఎం జగన్ అరాచకాలు సృష్టిస్తున్నారు



(మొదటిపేజీ తరువాయి)

ఎలాంటి ఆధారాలు లేకుండా అన్యాయంగా అరెస్టు చేశారు. పోలవరం పనులు 70 శాతం పూర్తి చేసినందుకేనా అరెస్టు చేసింది. వైసీపీ ప్రభుత్వంపై యుద్ధం మొదలు పెట్టాలని నిర్ణయించాం. టీడీపీ, జనసేన ఉమ్మడి కార్యాచరణ మొదలు పెడతాం. ఈ ప్రభుత్వంలో అందరూ బాధితులుగా మారారు. అమరావతి రైతులపైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టారు. వైసీపీ చేసే ప్రతి తప్పును ప్రజా క్షేత్రంలో ఎండగడతామని అన్నారు.
వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, కలిసి పోటీ చేస్తుంది. బీజేపీ నిర్ణయం.. ఆ పార్టీ తీసుకుంటుంది. మిగతా అన్ని విషయాలు జనసేన, టీడీపీ జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయిస్తుంది. అందరం కలిసి ఈ ప్రజావ్యతిరేక జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు పోరాడతామని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడితే అసెంబ్లీ సాక్షిగా నా తల్లిని అవమానించారు. నా భార్య బ్రాహ్మణిపై కూడా అసభ్య పోస్టులు పెట్టారు. భువనేశ్వరి కళ్లలో నవ్వు చూసేవరకు పోరాటం కొనసాగుతుందని పవన్ చెప్పారు. అమ్మతో పవన్ మనసు విప్పి మాట్లాడారు... ఎంతో ధైర్యం చెప్పారు. వైసీపీ ప్యాకప్ అయ్యే టైం వచ్చింది. వైసీపీవి అన్ని ఆధారాలు లేని ఆరోపణలు. ఎవరికి భయపడాల్సిన అవసరం మాకు లేదు. ఎందుకంటే మేము ఎలాంటి తప్పు చేయలేదు. పదవులను స్వలాభం కోసం ఏనాడు మేం వాడుకోలేదని లోకేష్ అన్నారు.

## దుమారం రేపుతున్న లూథ్రా ట్వీట్

(మొదటిపేజీ తరువాయి)

లూథ్రా వాదనలు వినిపించారు. కానీ, చంద్రబాబు పాత్ర ఉందన్న ప్రభుత్వ తరపు లాయర్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనతో కోర్టు ఏకీభవించింది. చంద్రబాబుకు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో.. ఆయన్ను రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు సీఐడీ పోలీసులు. మూడు రోజులుగా చంద్రబాబు.. జైల్లోనే ఉన్నారు. దీంతో.. చంద్రబాబు వయస్సు, ఆరోగ్యం, హోదా దృష్టిలో ఉంచుకుని... హౌస్ రిమాండ్ అయినా ఇవ్వాలని కోర్టులో ప్రయత్నించి విఫలయ్యారు లాయర్ సిద్ధార్థ లూథ్రా. ఇప్పుడు.. చంద్రబాబు బెయిల్ కోసం.. అటు ఏసీబీ కోర్టు, ఇటు హైకోర్టులోనూ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. నిన్న రాజమండ్రి జైలుకు వెళ్లి చంద్రబాబుతో ములాఖత్ అయ్యారు. ఆ తర్వాత... చంద్రబాబు కుటుంబసభ్యులతోనూ ప్రత్యేకంగా సమావేశమయ్యారు.చంద్రబాబు కేసును వాదిస్తున్న సమయంలో... లూథ్రా చేస్తున్న వరుస ట్వీట్లు చర్చకు దారితీస్తున్నాయి. సూక్తులు వల్లిస్తూ... కొటేషన్లు పెడుతూ ఆయన చేస్తున్న ట్వీట్లకు అర్థాలు వెతుకుంటున్నారు టీడీపీ శ్రేణులు. నిన్న మధ్యాహ్నం లూథ్రా ఆసక్తికర ట్వీట్ చేశారు. అన్ని ప్రయత్నాలూ చేసినా న్యాయం కనుచూపుమేర కనిపించనప్పుడు కత్తి పట్టడమే సరైందని.. పోరాటమే శరణ్యం అంటూ.. సిక్కుల గురువు గురుగోవింద్ సింగ్ సూక్తి ప్రస్తావిస్తూ ట్వీట్ చేశారు. చంద్రబాబు కేసును వాదిస్తున్న సమయంలో లూథ్రా ఇలాంటి ట్వీట్ చేయడం ఏపీ రాజకీయాల్లో సంచలనంగా మారింది. లూథ్రా లాంటి సీనియర్ న్యాయవాది ఇలాంటి ట్వీట్ చేయడం టీడీపీ శ్రేణులను కొంత కలవరానికి గురిచేసింది. లూథ్రా ట్వీట్ ప్రకారం చంద్రబాబుకు ఇప్పట్లో బెయిల్ వచ్చే అవకాశం లేదా? అనే అనుమానాలు టీడీపీ శ్రేణుల్లో వ్యక్తమవుతున్నాయి. మరోవైపు.. రాజకీయ వర్గాల్లోనూ ఆ ట్వీట్ హాట్ టాపిక్‌గా మారింది.నిన్నటి ట్వీట్‌పై చర్చ జరుగుతుండగానే... ఇవాళ ఉదయం మరో ట్వీట్ చేశారు లూథ్రా. ఈ ట్వీట్‌లో స్వామి వివేకానంద కర్మయోగంలో ఇలా అన్నాడు అంటూ రాసుకొచ్చారు. ప్రపంచంలో తమకు ఎదురవుతున్న అవమానాలను, అపహాస్యాన్ని పట్టించుకోకుండా మనిషి తన విధులను నిర్వర్తించాలని పేర్కొన్నారు. అలాగే... న్యాయం, ధర్మం కోసం నిలబడిన సిక్కు గురు చెప్పిన సూక్తులను అర్థం చేసుకోనివారి మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఆయన ఎందుకు అలా ట్వీట్లు చేస్తున్నారు..? ఆ ట్వీట్ల వెనుక ఉన్న అర్థం ఏంటి..? అన్న దానిపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. మరోవైపు.. టీడీపీ శ్రేణులను ఆయన రెచ్చగొడుతున్నారన్న వాదన కూడా వినిపిస్తోంది.

## ఉగ్రస్థావరాలను చుట్టుముట్టిన భారత సైనికులు

(మొదటిపేజీ తరువాయి)

పెట్టింది. ఈ క్రమంలోనే మరోసారి కాల్పులు, బాంబు పేలుళ్లు సంభవించాయి. అనంత్‌నాగ్‌లో తలదాచుకున్న ఇద్దరు ఉగ్రవాదులను చుట్టుముట్టినట్టు ఆర్మీ స్పష్టం చేసింది. జవాన్లను బలి తీసుకున్న ఆ టెర్రరిస్టులను మట్టుబెట్టేందుకు చూస్తోంది. ఉగ్రవాదుల కాల్పుల్లో అమరులయ్యారని, ఇందుకు కచ్చితంగా బదులు తీర్చుకుంటామని ఆర్మీ వెల్లడించింది. ఈ దాడులపై జమ్మూలో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమవుతున్నాయి. పాకిస్థాన్‌కి చెందిన ఉగ్రవాదులే ఈ పని చేశారని, పాక్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు ఆందోళనకారులు. జమ్మూలో భారతీయ జనత యువ మోర్చ ఆందోళన చేపట్టింది. కల్నల్ మన్‌ప్రీత్ సింగ్‌పై దాడికి నిరసనగా నినాదాలు చేసింది. ఉగ్రవాదుల దిష్టిబొమ్మల్ని తగల బెట్టింది. అమరుల కుటుంబ సభ్యులు ఈ ఘటనను తట్టుకోలేకపోతున్నారు. ఉగ్రవాదుల కాల్పుల్లో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స అందిస్తుండగానే ప్రాణాలు కోల్పోయారు. కుటుంబ సభ్యులు కల్నల్ సింగ్‌ని తలుచుకుని భావోద్వేగానికి గురవుతున్నారు. ఉదయమే తాము కాల్ చేసి మాట్లాడామని, మళ్లీ కాల్ చేస్తా అని వెంటనే కాల్ కట్ చేశాడని చెప్పారు. గతేడాది సేనా మెడల్ అందుకున్నాడని కన్నీళ్లు పెట్టుకున్నారు. అమర జవాన్లకు ఆర్మీ అధికారులు నివాళులు అర్పించారు. లష్కరే తోయిబాకు చెందిన షాడో గ్రూప్ రెసిస్టెన్స్ ఫ్రంట్ ఈ దాడి చేసినట్లు అధికారులు వెల్లడించారు. రాజౌరిలోని నార్లాలో జరిగిన ఎన్‌కౌంటర్ లో భద్రతా సిబ్బంది ఇద్దరు ఉగ్రవాదులను హతమార్చారు. ఈ ఎన్ కౌంటర్ రెండు రోజులు వరకు కొనసాగింది. అధికారులు, భద్రతా బలగాల పాకిస్థానీ గుర్తులతో ఉన్న మందులను, యుద్ధ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి భారత సైన్యం, జమ్మూ కశ్మీర్ పోలీసులు ఇద్దరు ఉగ్రవాదుల కదలికలను గుర్తించారని డిఫెన్స్ పీఆర్వో, లెఫ్టినెంట్ కల్నల్ సునీల్ బర్త్వాల్ తెలిపారు. సెప్టెంబర్ 12వ తేదీన భద్రతా దళాలు ఆ ఇద్దరు ఉగ్రవాదులను చుట్టుముట్టాయి. ఇరు వర్గాల మధ్య భీకర కాల్పులు జరిగాయి. ఆ కాల్పుల్లో ఒక ఉగ్రవాది హతమయ్యాడు. రెండో ఉగ్రవాదిని సెప్టెంబర్ 13వ తేదీన హతమార్చాయి భద్రతా బలగాలు.

## ఏడాది దిగుబడి ఆధారంగా ఇన్సూరెన్స్ ఇచ్చేలా చర్యలు తీసుకోండి...




### ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి..

**అనంతపురం, (ప్రజా తపన )సెప్టెంబర్ 14**

అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఉన్న డిపిఆర్సీ భవనంలో గురువారం నిర్వహించిన జిల్లా సాగునీటి మరియు వ్యవసాయ సలహా మండలి సమావేశంలో జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు డా. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కే.వి.ఉషాశ్రీచరణ్, పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ హెచ్.ఎల్.సి., హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ కింద కేటాయించిన నీటిని ఆచితూచి వాడుకోవాలన్నారు. తాగునీటి కోసం కేటాయించిన నీటిలో హెచ్.ఎల్.సి., హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ కింద 50 శాతం చొప్పున నీటిని తీసుకోవాలని, దీని ద్వారా ఆయకట్టుకు కూడా నీరు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల్లో ఆరుతడి పంటలు సాగు చేసేలా చూడాలన్నారు. కేసీ కెనాల్ డైవర్షన్ కింద కేటాయించిన 10 టీఎంసీల నీటిని పొందేందుకు మన హక్కులు కాపాడుకోవాలన్నారు. ఎంపీఆర్, పిఎబిఆర్ డ్యాం గేట్ల మరమ్మతులు చేపట్టాలన్నారు. ఈ ఏడాది దిగుబడి ఆధారంగా (ఎకరాకు పది బ్యాగులు చొప్పున) ఇన్సూరెన్స్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, ఇన్పుట్ సబ్సిడీ కూడా ఇచ్చేలా చూడాలన్నారు. జిల్లాలో 24 మండలాల్లో తక్కువ వర్షపాతం ఉందని, రెయిన్ గేజ్ లను మరమ్మతులు చేపించాలన్నారు. తుంగభద్ర డ్యామ్ దిగువ భాగంలో కర్ణాటకలో చేపడుతున్న ప్రాజెక్టు నిర్మాణం ద్వారా మన జిల్లాకు నీరు వచ్చే పరిస్థితి లేదని, కర్ణాటకలో కడుతున్న ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆపేసేలా సమావేశంలో తీర్మానం చేయాలన్నారు. భూగర్భ జలం తగ్గుతున్న నేపథ్యంలో రైతులకు ఐదు గంటలు ఒకసారి, నాలుగు గంటలు ఒకసారి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలన్నారు.





# సామాజిక చైతన్యానికి ప్రతీక కాళోజీ

సామాజిక చైతన్యానికి, ఉద్యమానికి ప్రతీక కాళోజీ నారాయణరావు అని వక్తలు అభిప్రాయపడ్డారు. తెలుగు శాఖ, హెచ్ సియు ఆధ్వర్యంలో గురువారం నాడు కాళోజీ నారాయణరావు జయంతోత్సవాన్ని తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. సెప్టెంబర్ 9 వతేదీన పుట్టిన కాళోజీ జయంతిని ఆరోజు తెలుగు శాఖ అధ్యాపకులు వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో వక్తలుగా పాల్గొనడం వల్ల జరుపుకోలేకపోయామని అందువల్ల నేడు జరుపుకుంటున్నామని శాఖాధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ప్రముఖ సాహితీ విమర్శకులు ఆచార్య పిల్లలమర్రి రాములు ముఖ్యవక్తగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రాంతంలో తెలుగు భాషా చైతన్యాన్ని పెంపొందించడంలో కాళోజీ నారాయణరావు పాత్ర చిరస్మరణీయమైందని ఆచార్య పిల్లలమర్రి రాములు అన్నారు. చిన్ననాటి నుంచి కాళోజీ తిరుగుబాటు లక్షణాలు ఉన్నవారనీ, నిజామ్ కాలంలో తెలుగు భాష, తెలుగు వాళ్ళందరికోసం కాళోజీ పోరాడారని, దానిలో భాగంగానే విశాలాంధ్ర ఉద్యమాన్ని, హైదరాబాద్ రాజధానికావాలనడాన్నీ చూడాలన్నారు. తర్వాత తెలంగాణ, రాయలసీమ, ఆంధ్ర ప్రాంతాలలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని 1969 ఉద్యమంలో ఎత్తి చూపించారని ఆచార్య పిల్లలమర్రి రాములు అన్నారు. కాళోజి భాషాప్రయోగాలను, వాటిలోని ఔచిత్యాన్ని సోదాహరణంగా వివరించారు.







ఈ సమావేశానికి డా.భూక్యా తిరుపతి స్వాగతం పలుకగా, ఆచార్య డి.విజయలక్ష్మి వందన సమర్పణ చేశారు. ఈ సమావేశంలో ఆచార్య ఎం.గోనానాయక్, డా.భూక్యాతిరుపతి, డా.బాణాల భుజంగరెడ్డి, డా.డి.విజయకుమారి, డా.శంకర్ అనంత, డా.రాగ్యా నాయక్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంకెళ్ల (సైకో)రాజ్యం పోవాలి - సైకిల్ రాజ్యం రావాలి....

**వైయస్సార్ పార్టీ యంగ్ సైకో రెడ్డి పార్టీ....**

**బ్రిటిష్ పాలన మళ్లీ మొదలైంది-మీరే కాపాడాలి.**

**మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన టిడిపి సీనియర్ నేత పిజెఆర్.**

**గుత్తి (ప్రజాతపన )సెప్టెంబర్ 15**

పట్టణంలో గాంధీ కూడలి వద్ద తెలుగుదేశం పార్టీ శ్రేణులు
సంకెళ్ల ( సైకో ) రాజ్యం పోవాలి– సైకిల్ రాజ్యం రావాలని నినాదాలు చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో మాత్రం బ్రిటిషర్స్ పాలన మళ్లీ మొదలైంది మీరే కాపాడాలని గుత్తి పట్టణం లో గురువారం మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన గుంతకల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పీజేఆర్ ట్రస్ట్ అధినేత పెరుమాళ్ళ జీవానంద రెడ్డి. గుత్తి పట్టణం గాంధీ సర్కిల్ వద్ద గాంధీ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పెరుమాళ్ళ జీవానంద రెడ్డి తో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు కళ్ళకు గంతలు కట్టి నోటికి నల్లటి రిబ్బన్లు కట్టుకొని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అనంతరం బ్రిటిషర్ పరిపాలన పోవాలి మన స్వతంత్ర పరిపాలన రావాలని నినాదాలు చేశారు. అనంతరం జీవానంద రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మనం ఈరోజు చూస్తున్నాం ఆంధ్రప్రదేశ్ నందు గత నాలుగున్నర సంవత్సరాల నుండి జరుగుతున్న పరిపాలన అనేది భారత రాజ్యాంగం పద్ధతిగా ఏర్పాటు చేసినటువంటి ఈ ప్రభుత్వం ఈరోజు భారత రాజ్యాంగాన్ని పక్కనపెట్టి తన సొంత రాజారెడ్డి రాజ్యాంగాన్ని జగన్ రెడ్డి ఏర్పాటు చేసుకొని నాలుగున్నర సంవత్సరాలుగా ఏర్పాటుచేసిన పరిశ్రమలన్నీ ప్రారదోలుతూ నిల్వ ఉన్న సహజ వనరులను ఇసుకను అక్రమంగా తరలిస్తూ కోట్లు దోచుకుంటూ కల్తీ మద్యాన్ని తన సొంత పరిశ్రమల ద్వారా ప్రజలకు విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యాన్నీ పక్కన పెట్టేసి రాష్ట్ర అభివృద్ధిని మరిచి జగన్ రెడ్డి పరిపాలన చేస్తున్నారన్నారు. నారా చంద్రబాబునాయుడు మన రాష్ట్రం కోసం ఎంత కష్టపడారో మనం చూస్తున్నామన్నారు తెలంగాణ రాష్ట్రాన్ని ఎంత అభివృద్ధి చేశారనేది ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. అభివృద్ధి ప్రదాత అయినటువంటి నారా చంద్రబాబునాయుడు ని అక్రమంగా రెస్టు చేశారన్నారు. రాజ్యాంగం బద్ధంగా పరిపాలన చేస్తుంటే 14 సంవత్సరాలు సీఎం గా ఉండి మచ్చలేని నారా చంద్రబాబునాయుడుని చూసి ఓర్వలేక సీఎం జగన్ మోహన్ రెడ్డి 16 నెలలు జైల్లో ఉన్నారని అందరూ నాలాగే జైల్లో ఉండాలని సొంత రాజ్యాంగాన్ని ఉపయోగించి అక్రమంగా అన్యాయంగా బాబు ని అరెస్టు చేశారన్నారు.
భారతదేశం లో ఆంధ్రప్రదేశ్ నందు స్వాతంత్రం పూర్తిగా హరించక పోయి అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలు కాకా ఆర్థిక నేరాలు మోపిన జగన్ మోహన్ రెడ్డి కనుసన్నుల్లో పూర్తిగా బంది







అయిపోయిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమారిస్టుపై ప్రజలు నిరసనలు తెలియజేస్తుంటే 144 సెక్షన్ అమలులోకి తెచ్చి, ప్రజల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్న జగన్ రెడ్డి బ్రిటిష్ పాలన ని తలపిస్తుందన్నారు. భారత రాజ్యాంగం మానవ హక్కుల ని కాలరాస్తున్నారన్నారు .ప్రభుత్వ వ్యవస్థలను తన సొంత కక్షలకు ప్రతికరాలకు ఉపయోగించి ప్రజలను ప్రజా శ్రేయస్సు రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా గాలికి వదిలేసి సీఎం జగన్ సైకో విధానాన్ని నిరూపిస్తూ ప్రజల పక్షాన గొంతు విప్పే నాయకుల మీద అక్రమ కేసులని భోజనం దౌర్జన్యాలను ప్రేరేపిస్తూ రాష్ట్ర ప్రజలను పూర్తిగా భయభ్రాంతుల కు గురి చేస్తున్నారన్నారు. కావున కీర్తిశేషులు మహాత్మా గాంధీ ఏ లోకంలో ఉన్న మరొక్క సారి మాకోసం ఈ రౌడీ రాజ్యాన్ని ప్రారదోలలని ప్రతి పొరిడిలోనూ మీరు రావాలని మా రాష్ట్రాన్ని కాపాడాలని వేడుకుంటున్నాం అన్నారు. (వైస్సార్సీపీ ) యంగ్ సైకో రెడ్డి మరియు ఆయన అనుచరులు మెడికల్ ఫిట్ అని హాస్పటల్లలో చూపించుకోవాలన్నారు. భవిష్యత్తులో మీ కర్మలకు మీరు అనుభవించక తప్పదన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పిజెఆర్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## గుత్తిలో నేడు స్పందన- జగనన్నకు చెబుదాం కార్యక్రమం..

**గుత్తి (ప్రజా తపన )సెప్టెంబర్,15**


శుక్రవారం ఉదయం 10.00 గంటల ల నుండి మధ్యాహ్నం 1.00 గంట ల వరకు గుత్తి మండలం నకు సంబంధించిన " స్పందన - జగనన్న కు చెబుదాం" కార్యక్రమం పట్టణంలో సత్రం మిట్ట వద్ద ఉన్న " నిజామి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించబడును. ఈ సందర్భంగా ఈ కార్యాక్రమం నకు జిల్లా కలెక్టర్ గౌతమి, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు హాజరవుతారు. అలాగే ఈ అవకాశాన్ని అందురు అర్జీదారులు ఉపయోగించు కొన వలసినదిగా స్థానిక తహసిల్దార్ మహబూబ్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు

## ఎస్బిఐ ఖాతాదారులకు సువర్ణవకాశం

### నేడు 20 లక్షల ప్రమాదబీమా చేయించండి - కుటుంబాన్ని రక్షించండి..

**పామిడి (ప్రజా తపన )సెప్టెంబర్ 15**

పట్టణము లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పామిడి శాఖ ఖాతాదారులు 20 లక్షల ప్రమాద బీమా సువర్ణవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పామిడి స్టేట్ బ్యాంక్ మేనేజర్ విక్రమ్ సారనాథ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రమాద బీమా దినోత్సవ సందర్భంగా సెప్టెంబర్ 15న 1000 రూపాయలు బీమా పథకం కి చెల్లిస్తే 20 లక్షలు వర్తిస్తుందని ఆయన తెలిపారు. ప్రమాదవ శాత్తు వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబానికి 20 లక్షల రూపాయల చెక్కును అందజేస్తామన్నారు. ఈ ప్రమాద బీమా కుటుంబాలకి రక్షణగా ఉంటుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అనంతరం అయన



మాట్లాడుతూ 18 సంవత్సరాలు నుండి 65 సంవత్సరాల వయసుగల ఎస్బిఐ బ్యాంకు ఖాతాదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు

## ఉప్పర ,సగర ప్రతిభా పురస్కారాలకు ఆహ్వానం..

**సత్యసాయి (ప్రజాతపన )సెప్టెంబర్ 15**

జిల్లాలో ఉప్పర, సగర విద్యార్థినీ విద్యార్థులకుప్రతిభా పురస్కారాలను, అక్టోబర్ 2 గాంధీ జయంతి నాడు సప్తగిరి డిగ్రీ కళాశాల హిందూపురం నందు పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాలలో 400 మార్కులు వచ్చినటువంటి విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలో 450 మార్కులు వచ్చినటువంటి విద్యార్థులు ఇంటర్మీడియట్ నందు ప్రభుత్వ కళాశాలలో 700 మార్కులు వచ్చినటువంటి విద్యార్థిని విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలో 750 మార్కులు వచ్చినటువంటి విద్యార్థినీ విద్యార్థులు మీయొక్క మార్క్స్ కార్డ్ బయోడేటాను హిందూపురం మధుర మీనాక్షి కళ్యాణ మండపము లో నిర్వహించబడును. తదుపరి వివరాలకు భగీరథ ఎడ్యుకేషనల్ సేవా ట్రస్ట్ హిందూపురం. చరవాణి ద్వారా సంప్రదించగలరు
8179104066,నాగ 7981641035, 8008544627.

## సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**డోన్( ప్రజా తపన ) సెప్టెంబర్ 15**

పట్టణంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈనెల 19న డోన్ పట్టణంకు రానున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ మన జీర్ జిలాని శామూన్, ఎస్పి రఘువీర్ రెడ్డి, ఆర్డిఓ వెంకట్ రెడ్డి, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, అధికారులతో కలిసి సభ నిర్వహణకు సంబంధించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. సీఎం పర్యటన సందర్భంగా పట్టణంలో అనువైన స్థలాలతో పాటు నిర్వహణపై అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో తాసిల్దార్ విద్యాసాగర్, డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్,మీట్ చైర్మన్ వెంకట రాముడు,ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కుట్టుమిషన్లు మరియు సర్టిఫికెట్ ల పంపిణి..



**గుంతకల్లు(ప్రజాతపన ) సెప్టెంబర్ 14**

పట్టణానికి చెందిన "పీపుల్స్ హెల్త్, ఎడ్యుకేషన్,ఎకనామికల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ "(ఫియార్డ్స్ )సంస్థ ఆధ్వర్యంలో,గుంతకల్లు పట్టణంలోని పోర్టర్స్ లైన్ లో ఉదయం 11 గంటలకు కుట్టు శిక్షణా కేంద్రం ఆవరణంలో, శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టుమిషన్ తో పాటు సర్టిఫికెట్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వార్డు కౌన్సిలర్ షేక్ ఇబ్రహీం బాషా పాల్గొని మాట్లాడుతూ "మహిళలకు జీవనోపాధి కల్పించాలనే సదుద్దేశ్యం తో ఇటువంటి మంచి కార్యక్రమం చేపట్టిన సంస్థ వారిని అభినందిస్తూ, మహిళలు ఇటువంటివి సద్వినియోగం చేసుకోవాలన్నారు. అతిధులుగా మహిళా సంఘమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లమడి పుష్పాంజలి, సావిత్రిబాయి పూలే మహిళా మండలి అధ్యక్షురాలు భారతి, ప్రముఖ బ్లడ్ డోనర్ బ్రహ్మ, కుట్టు శిక్షణ అధ్యాపకురాలు సునీల తదితరులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమం నిర్వాహకులు ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి లక్ష్మీనరసమ్మ, మేనేజింగ్ డైరెక్టర్ బైనేని శ్రీనివాసరాజు సభ్యులు దేవయ్య,చిన్నపాల్ రాజు శివన్న పాల్గొన్నారు.



## ముదిరాజ్ మత్స్యకారులను బిసి-ఏ లో చేర్చాలి

**నాగర్ కర్నూల్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ మత్స్యకారులను బీసీ-ఏ లో తక్షణమే చేర్చాలని మత్స్య సంపదను పెంచాలని నూతన రక్షణ చట్టాన్ని రూపొందించాలని 1000 కోట్ల రూపాయలతో ముదిరాజ్ సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్రం కోసం అమరుడైన తొలి అమరవీరుడు "కానిస్టేబుల్ కిష్టయ్య", పాలమూరు మట్టి పరిమళం నిజాం పాలనలో విరోచిత సాహస వీరుడు రాబిడ్ హుడ్ "పండుగ సాయన్న" జీవిత చరిత్రలను పాఠ్యప్రణాళికలో పొందుపరచాలని ప్రభుత్వాన్ని కి విన్నపం చేశారు. ఈ సందర్భంగా గురువారం తెలకపల్లి మండలం తాళ్లపల్లి గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కమిటీని సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మత్స్య సొసైటీ జిల్లా నాయకులు హరికృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపట్టిన మత్స్య సంపదను అదనంగా పెంచాలని నూతన రక్షణ చట్టాన్ని రూపొందించాలన్నారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 60 లక్షల జనాభా ఉన్న ముదిరాజులు సాంఘికంగా ఆర్థికంగా వెనుకబడిన అసంఘటిత కార్మికులైన మత్స్యకారుల సంక్షేమ నిధి 1000 కోట్లతో ముదిరాజ్ సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు అదేవిధంగా రాబిట్ హుడ్ పండుగ సాయన్న విరచిత సాహసా చరిత్రను తెలంగాణ రాష్ట్ర తొలి అమరవీరుడు కానిస్టేబుల్ కిష్టయ్య జీవిత చరిత్రలను పాఠ్య ప్రణాళికలో పొందుపరచాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్ జనాభా తమాషా ప్రకారం స్థానిక ఎన్నికలలో అవకాశం ఇవ్వాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారుల రక్షణ చట్టాలను రూపొందించాలి. జాతి ఆర్థికంగా, విద్యా పరంగా, రాజకీయంగా, ముందుకు సాగేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలి. కావున రాష్ట్రంలో ఉన్న ముదిరాజ్ కులపెద్దలు, మేధావులు, విద్యావంతులు, జర్నలిస్టులు, లాయర్లు, కళాకారులు, పార్టీలకు, పదవులకు, అతీతంగా మరో ఉద్యమానికి నడుం బిగించాలి. భవిష్యత్తు అభివృద్ధి కోసం పాటుపడాలి. అందుకుగాను తక్షణమే మనమందరం సమిష్టిగా ఏకమవుదాం! ముదిరాజ్ సత్తా చాటుదాం!! అన్నారు .ఇకనైనా మనం మేలుకోకపోతే "ఏ కులం అయితే చట్టసభల్లో ఉండదో ఆ కులం అంతరించిపోయే ప్రమాదం ఉంటుంది". కనుక ఒకసారి ఆలోచించండి ముదిరాజు జాతిలో ఉన్న మేధావులారా? అని అన్నారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన మత్స్య సొసైటీ అధ్యక్ష కార్యదర్శులకు మరియు డైరెక్టర్లకు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు గజ్జలయ్య, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, కార్యదర్శి శంకరయ్య, డైరెక్టర్లు శ్రీనివాసులు, రాములు యాదయ్య, సందీప్, లింగయ్య, శివ,కమిటీ సభ్యులు తిరుపతయ్య, జంగయ్య,నిరంజన్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు

## ఎల్లమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ

**నాగర్‌కర్నూల్**



గ్రామ దేవతలను పూజిస్తేనే ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటారని జిల్లా గ్రంథాలయ చైర్మన్ హనుమంతరావు అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లాలోని తెలకపల్లి మండలం జంగమోనిపల్లి గ్రామంలో ఎల్లమ్మ గుడి నిర్మాణానికి ఎమ్మెల్యే మర్రి జనార్దనరెడ్డి, 5 లక్షల ఎస్ డి ఎఫ్, నిధులు మంజూరు చేయడం తో గ్రామ సర్పంచి కొట్టే అమృత రామ్ చంద్రయ్య ఆధ్వర్యంలో ఎల్లమ్మ గుడి భూమి పూజ కార్యక్రమానికి గ్రంథాలయ చైర్మన్ ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చురుకుగా కొనసాగుతున్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో మరింత గ్రామ అభివృద్ధి చేస్తామని వారు కొనియాడారు. ఎల్లమ్మ గుడి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే మర్రి జనార్ రెడ్డికి గ్రామ సర్పంచ్ గ్రామ ప్రజలు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొట్టే అమృత రామ్ చంద్రయ్య, ,ఉప సర్పంచ్ కొట్టే బలరామ్, సింగిల్ విండో డైరెక్టర్ జంపల్లి నరేందర్ రెడ్డి, ఎంపీటీసీ మోగుతాలా లింగమయ్య, బిఆర్ఎస్ నాయకులు కొట్టే బలరామ్, కడారి బాలస్వామి, కొట్టే తిరుపతయ్య, జాలనీ మల్లేష్. రాజు, బాలు, శ్రీను, లక్ష్మయ్య, ఆంజనేయులు, మల్లేష్ , చంద్రయ్య,బాల లింగం, లిగవయ్య, నరేందర్ గౌడ్, కృష్ణయ్య, ఎర్ర బాలస్వామి, గ్రామ ప్రజలు, మహిళలు రైతులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో పత్తి పంట లో నీటినిలువపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

**కమాన్ పూర్**

భారీ వర్షాల వల్ల పత్తి పంటల్లో నీరు నిల్వ ఉంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ మండల విస్తరణ అధికారులు సురేష్ నాయక్ యాదగిరి శ్రీనివాసులు తెలిపారు. ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాలకు మొక్క వేర్ల వద్ద నీరు నిలిచి ఉండి ఆక్సిజన్ శాతం తగ్గిపోయి వేర్ల శ్వాసక్రియరేటు మందగించి పోషక పదార్థాలను సరిగ్గా గ్రహించక పోవడం వల్ల పోషకాల లోపం ఏర్పడుతుంది అని పేర్కొన్నారు. అంతేకాకుండా మొక్క యొక్క రోగ నిరోధక శక్తి తగ్గి చీడపీడల సమస్యలు ఉత్పన్నమై పంట దిగుబడులు తగ్గిపోతాయి. ఈ నేపథ్యంలో ముందుగా వర్షపు నీటిని బయటకు పంపించి నివారణ చర్యలను చేపట్టటం ద్వారా ఎరువుల వినియోగంసామర్థ్యం పెరుగుతుంది. ఒకవేళ వర్షపు నీటిని బయటకు పంపించలేని పరిస్థితులలో మొక్కలకు పైపాటుగా పోషకాలను । అందించవచ్చును. ఇందుకోసం యూరియా 20 గ్రా. లేదా పొటాషియం నైట్రేట్ (13-0-45) 10 గ్రా. లేదా 19-19-19 10 గ్రా. ను లీటరు నీటికి కలిపి పది రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలి అని పేర్కొన్నారు...అలాగే ఇనుపధాతు లోప నివారణకు 2.0 గ్రా. ఫెర్రస్ సల్ఫేట్, జింకు ధాతు లోప నివారణకు 2.0 గ్రా. జింక్ సల్ఫేట్, మెగ్నీషియం లోప నివారణకు 10 గ్రా. ల మెగ్నీషియం సల్ఫేట్, బోరాన్ లోప నివారణకు 1.5 గ్రా. బోరాక్స్ ను లీటరునీటికి కలిపి సది రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలి. వర్షాలు తగ్గాక ముందుగా కలుపు నివారణ కోసం క్విజాలోఫాస్ ఇథైల్ 400 మి.లీ + పైరిథియోబాక్ సోడియం 250 మి. లీ ను 200 లీటర్ల నీటిలో కలుపుకొని ఒక ఎకరానికి పిచికారి చేసుకోవడం ద్వారా పొలంలోని గడ్డిజాతిమరియు వెడల్పాకు కలుపును సమర్థవంతంగా నివారించుకోవచ్చు అని పేర్కొన్నారు. ఇప్పుడు పూత మరియు కాయ దశలో ఉన్న ప్రతి పంటకు 20-25 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ ఎరువులనుమొక్కలకు 5-6 సెం.మీ దూరంలో వేసుకోవడం ద్వారా పూత మరియు మొగ్గ రాలడం ను కొంతమేర అరికట్టవచ్చును అని పేర్కొన్నారు

## టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు అరెస్ట్

**నాగర్ కర్నూల్**



పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు లో జరుగుతున్న అవతకతలను,పనులు ఇంకా పూర్తి కాకపోయినా ఎన్నికల కోసం కెసిఆర్ ప్రాజెక్టు ను అట్టహాసంగా ప్రారంభించడానికి సాక్షదారులతో సహా నిరూపించడానికి ఈ రోజు ప్రాజెక్ట్ సందర్శనకు పిలుపునిచ్చిన కొల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ సభ్యులు శ్రీ చింతలపల్లి జగదీశ్వర్ రావు ని నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి పోలీస్ లు అరెస్ట్ చేసి తాడూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. బిఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను అడ్డుగా పెట్టుకొని ప్రభుత్వ అవినీతి గురించి ప్రశ్నిస్తున్న వారి గొంతు నొక్కుతున్నారని,ప్రాజెక్టుల పేరుతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ పనులు పూర్తి చేయకుండా ఓట్ల కోసం ప్రజలను మభ్య పెడుతున్నారని వారు అన్నారు. ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులు ప్రాజెక్టు ప్రారంభం అయితే మాకు నష్టపరిహారం చెల్లించేది ఎవ్వరని ఆవేదన చెందుతున్నారని తెలియజేశారు. బిప్రాజెక్ట్ నిర్మాణం పనులు పూర్తి అయితే కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రాజెక్ట్ సందర్శనకు వెళ్తే అనుమతించకుండా ఎందుకు అడ్డుకుని అరెస్ట్ చేస్తున్నారని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## ములుగు జిల్లాలో రోడ్డు ప్రమాదం

## కారు, బొలెరో ఢీ?ఒకరు మృతి

**ములుగు**

ములుగు జిల్లా తాడ్వాయి పసర మధ్య గల రహదారిపై కారు బొలెరో వాహనం ఢీకొన్నియి. ఘటనలో కారు లో వున్న ఒక్క వ్యక్తి మృతి చెందినట్టు సమాచరం. వివరాల్లోకి వెళ్తే ములుగు జిల్లా తాడ్వాయి పస్ర మధ్యగల అడవి మార్గంలో ఎదురు గా వస్తున్న బొలెరో ను కారు ర్ డీ కొట్టింది. చనిపోయిన వారి పేరు రాంకుమార్ గా గుర్తించారు. కారు లో ఇద్దరు ఉండగా ఇంకొకరి పరిస్థితి విషమంగా ఉండటంతో ములుగు ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. బాధితులు రు ఖమ్మం వాసులు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఏపీలో టీడీపీకి సానుభూతి పెరిగింది

## బండి సంజయ్

**కరీంనగర్**

ఏపీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్ట్ పై కరీంనగర్ ఎంపి బండి సంజయ్ స్పందించారు. ఏపీలో చంద్రబాబు అరెస్ట్ తో టీడీపీ కి సానుభూతి పెరిగింది. బాబు ను టార్గెట్ పెట్టుకొని అరెస్ట్ చేశారు. చంద్రబాబు అరెస్ట్ ను సామాన్య ప్రజలు తప్పు పడుతున్నారని అయన అన్నారు. మాజీ సీఎం అరెస్ట్ విషయం లో నిబంధన లు పాటించలేదు. ఇలా మాట్లాడితే.. టీడీపీ ఏజెంట్స్ అంటూ వైస్సార్సీపీ నేతలు ప్రచారం చేస్తున్నారు. తప్పు చేస్తే.. అరెస్ట్ చేయడం తప్పు కాదని అయన అన్నారు.

లోక్ సభ, శాసనసభ ఎన్నికలు వేరు వేరు గా వస్తే కరీంనగర్ అసెంబ్లీ నుంచి పోటీ చేస్తాను. ఇందులో ఎలాంటి అనుమానం లేదు. ఇప్పటికే కరీంనగర్ అసెంబ్లీ ఎన్నికల పని మొదలు పెట్టానని అయన అన్నారు.

## పబ్ లో యువకుడిపై దాడి

**హైదరాబాద్**

ఏపీ మాజీ డీజీపీ, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ గౌతమ్ సవాంగ్ కుమారుడు డేవిడ్ సవాంగ్ ఒక పబ్ లో హల్ చల్ చేసాడు. హైదరాబాద్ లోని ఒక పబ్ లో బుధవారం నాడు ఒక యువకుడిని చితకబాదాడు. దాడి తాలుకు చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటన పై మాజీ డీజీపి గౌతం సావాంగ్ని వివరణ కోరగా అచప స్పందించలేదని సమాచారం. పబ్బులో డీజే పాటలు విషయంలో ఘటన జరిగింది. .

## మూడవ రోజుకు అంగన్వాడి సమ్మె

**మిర్యాలగూడ**

మిర్యాలగూడ పట్టణంలోని ఆర్డీవో ఆఫీస్ ముందు అంగన్వాడి ఆయాల టీచర్ల సమ్మె మూడవ రోజుకు చేరుకుంది. నెలకు 26 వేల రూపాయలు టీచర్లకు, 20 వేల రూపాయలు ఆయాలకు పిఎఫ్, ఈఎస్ఐ, లాంటి సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ రాష్ట్రంలోని సమ్మె మూడు రోజుల నుంచి చేపట్టిన 78 శాతం మంది రోడ్లమీదకి వచ్చి సమ్మెను నిర్వహించారు. న్యాయమైన నిర్ణయం తీసుకొవాలని ప్రభుత్వాన్ని కోరారు. అంగన్వాడి టీచర్లకు ఆయాలకు సిపిఐ, సిపిఎం ఎం సిపియు, కాంగ్రెస్ పార్టీల నేతలు మద్దతు పలికారు.

## సంగారెడ్డి జిల్లాలో చిరుత సంచారం

**సంగారెడ్డి**

సంగారెడ్డి జిల్లా కంది మండలం ఏర్దనూర్ గ్రామ శివారులో ఉన్న గుట్టపై చిరుత పులి సంచారం కలకలం రేపింది. స్థానికులు పశు వులను మేపుతుండగా ఒక్కసారిగా గుట్టపై చిరుత ప్రత్యక్షమయింది. దాంతో పశువుల కాపరులు, రైతులు ప్రాణ భయంతో పరుగులు తీసారు. అధికారులకు సమాచారం ఇచ్చారు. చుట్టుపక్కల గ్రామాల్లో చిరుత సంచారం పై జాగ్రత్తగా ఉండాలని డప్పు చాటింపు చేసారు.

## ఘనంగా హిందీ భాషా దినోత్సవం

**కాకినాడ**

జాతీయ భాషగా హిందీని 1949 సెప్టెంబర్ 14న రాజ్యాంగ సభ ఆమోదించిందని ఆ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా సెప్టెంబర్ 14న దేశవ్యాప్తంగా హిందీ భాషా దినోత్సవం జరుపుకుంటున్నామని పి ఆర్ ప్రభుత్వ కళాశాల హిందీ విభాగ అధిపతి పి. హరి రామ్ ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో హిందీ భాషా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 నుంచి వినూత్న రీతిలో ప్రధాని నరేంద్ర మోడీ కృషితో అన్ని కేంద్ర ప్రభుత్వ శాఖల్లో హిందీ అమలులోకి వచ్చిందని అన్నారు. దేశంలో సుమారు 14 రాష్ట్రాల్లో ఎక్కువ మంది మాట్లాడే భాష హిందీ అని అన్నారు. హిందీ భాష అంతర్జాతీయ స్థాయి భాషగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. రవిశంకర్ పట్నాయక్ మాట్లాడుతూ మనకు మాతృభాష తెలుగు అయినా రెండో భాషగా హిందీని నేర్చుకోవాలని అన్నారు. డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో హిందీని నేర్చుకోవడం తప్పనిసరి అని అన్నారు. అనంతరం అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో హరిరాం ప్రసాద్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సుబ్బారావు, ఎస్. నగేష్, సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## జగన్, భారతీరెడ్డిలకు కోర్టు నోటీసులు

**విజయవాడ**

సీఎం జగన్, ఆయన సతీమణి, సాక్షి ఎండీ భారతీరెడ్డిలకు కోర్టు నుంచి నోటీసులు అందాయి. ప్రభుత్వ పథకాల సమాచారంతో పాటు ఎక్కువ రీచ్ ఉండే పత్రికను కొనాలని గతంలో ఏపీ ప్రభుత్వం జీవో జారీ చేసింది. వలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి ఒక్కొక్కరికి రూ. 200 చొప్పున మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దొడ్డిదారిన ఈ జీవో ఇచ్చి పరోక్షంగా సాక్షి పేపరు సర్కులేషన్ ను పెంచడంపై ఉషోదయా పబ్లికేషన్స్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఏపీ హైకోర్టులో కాకుండా ఢిల్లీ హైకోర్టులో విచారణ చేపట్టాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో భాగంగా నోటీసులను స్థానిక మంగళగిరి కోర్టు ద్వారా ఢిల్లీ హైకోర్టు సెర్వ్ చేయించింది. నేడు నోటీసులు తీసుకుని సీఎం క్యాంపు కార్యాలయానికి కోర్టు సిబ్బంది వచ్చినట్టు తెలుస్తోంది. జగన్ దంపతులకు నోటీసులు అందజేసినట్టు సమచారం.

## రోడ్డు ప్రమాదంలోనవ దంపతుల మృతి

**నల్గొండ**

నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం తాటికల్లు శివారులో రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్ మీద నకిరేకల్ నుంచి నల్లగొండ వెళు తున్న భార్యాభర్తలను ఇసుక ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భర్త మహేష్ స్పాట్ లోనే మృతి చెందగా , భార్య పరిస్థితి విషమంగా ఉండడంతో 108లో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాత్రి ట్రీట్మెంట్ జరుగుతుండగానే ఆమె కుడా చనిపోయింది. వీరిద్దరూ నెల రోజుల కిందటే ప్రేమ పెళ్లి చేసుకున్నట్లు సమాచారం. మృతులు కేతపల్లి మండలం, గుడివాడ కు చెందిన చిత్తలూరు మహేష్(22), రిషితగా (17) గుర్తినీచారు .ఇరువురి మరణంతో రెండు కుటుంబాల్లో విషాధ ఛాయలు అలుమకున్నాయి..

## యువకుడి ప్రాణాలు బలిగొన్న వివాహేతర సంబంధం

**సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా వివాహేతర సంబంధం పెట్టుకున్నాడన్న అనుమానంతో ఓ యువకుడ్ని దారుణంగా నరికి చంపిన సంఘటన జిల్లాలో చోటుచేసుకుంది. చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన నరేష్ వారం రోజుల క్రితం దుబాయ్ నుండి స్వగ్రామానికి వచ్చాడు. గతంలో గ్రామానికి చెందిన ఓ యువతి తో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని, యువతి కి సంబంధించిన బంధువులు బుధవారం రాత్రి నరేష్ ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా నరికి చంపారు. సమాచారం అందుకున్న చందుర్తి సి. ఐ. కిరణ్, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విమానాశ్రయం లో అక్రమ బంగారం స్వాధీనం

**రంగారెడ్డి**

శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో కస్టమ్స్ అధికారుల తనిఖీలు ఇద్దరు వేరు వేరు విమానాల్లో వచ్చిన ప్రయాణికుల వద్ద అక్రమ బంగారాన్ని గుర్తించారు. కౌలాంలంపూర్ నుండి హైదరాబాద్ - శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు వచ్చిన ప్రయాణికుడి వద్ద 636 గ్రాముల బంగారం గుర్తించారు. నింధితుడు బంగారాన్ని ఫ్యాన్ మోటార్ లో అమర్చుకుని వచ్చి అడ్డంగా కస్టమ్స్ అధికారులకు దొరికి పోయాడు. మరో నిందితుడు రియాద్ నుండి హైదరాబాద్ - శంషాబాద్ ఎయిర్ పోర్ట్ చేరుకున్నాడు నిందితుడి వద్ద 5 బంగారం బిస్కెట్లు గుర్తించారు కస్టమ్స్ అధికారులు. నింధితుడు బంగారం పాంట్ లోపల దాచుకుని వస్తుండగా పట్టుబడ్డాడు. ఇద్దరి వద్ద పట్టుబడ్డ బంగారం కిలో 268 గ్రాములుగా గుర్ధించారు. పట్టుబడ్డ బంగారం విలువ దాదాపు 73 లక్షల 97 వేలు ఉంటుందని అంచనా వేశారు కస్టమ్స్ అధికారులు

## బల్లు గుడ గ్రామంలో డ్రైనేజ్ కాలువ

## నిర్మించాలని గ్రామస్తులు ఆందోళ న

**దుంబ్రిగుడ**

దుంబ్రిగు డ మండలంలోని పోతంగి పంచాయతి పరిధిలో ఉన్న బ ల్లు గుడ గ్రామంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కొండపైన నుంచి భారీ గా వచ్చిన వరద నీరు గ్రామంలోని నివాస గృహాల కు చేరడంతో బయ అందో లన చెందారు ఇ ప్పటి వరకు నివాస గృహ లకు చేరుకుని వుంది వరదలతో పాటు కొండపై నుంచి ఊ ట్ట నీరు కలిసి భారీగా వరదా దూసుకు పోతున్న వరద గ్రామంలోని వెంటనే డ్రైనేజ్ కాలువ నిర్మించాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## దేవస్థానము వైద్యశాలకు మందులు విరాళం

**శ్రీశైలం**

శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న వైద్య శాలకు రోజు పొట్టి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ ఆర్.ఎస్. బ్రదర్స్ రిటైల్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ హైదరాబాద్ మరియు జి. శ్రీనివాసరావు, హైదరాబాద్ వారు పలురకాల మందులను శ్రీశైలం దేవస్థానికి విరాళంగా అందజేశారు. జ్వరం, ఒళ్ళునొప్పులు, బలహీనత, గ్యాస్టబుల్ మొదలైన వాటి నివారణ, ఎముకల బలానికిఅవసరమైన ఔషధాలను వీరు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ ఈ ఔషధాల విలువ సుమారు రూ. 4 లక్షలు వరకు ఉంటుందని తెలిపారు. కాగా దాతలు ఈ ఔషధాలను సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసుకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలి

**మంథని**

పార్లమెంటు సమావేశాలలో ప్రధాని నరేంద్ర మోడీ బిసి బిల్లు ప్రవేశపెట్టాలని కాంగ్రెస్ బీసీ సెల్ పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికారి కిషన్ జి గురువారం ఓ ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ దేశంలోనే మొదటి బీసీ ప్రధాని అయిన నరేంద్ర మోడీ బీసీ సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నట్లు కనిపిస్తుందని, మండల్ కమిషన్ సర్వే ఆధారంగా కాకుండా ప్రస్తుతం బీసీ జనాభా ఆధారంగా బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని పేర్కొన్నారు. బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తే చట్టసభల్లో అవకాశం కల్పించినట్లు అవుతుందని, వచ్చే పార్లమెంట్ సమావేశంలో బీసీ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందేలా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మంథని మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, రామగిరి మండల అధ్యక్షుడు బండారి సదానందం, ముత్తారం మండల అధ్యక్షుడు అల్లం కుమార్ స్వామి, కమాన్పూర్ మండల అధ్యక్షుడు గుంజపడుగు రవి ,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్లు తెరిచిన గ్రామ సంఘం లీడర్లు

**నాగర్ కర్నూల్**



లింగాల మండలం పరిధిలోని కొత్త కుం టపల్లి గ్రామంలో అంగన్వాడి వర్కర్స్ ధర్నాలో ఉండడం వల్ల అంగన్వాడి సెంటర్లు నడిపించుటకు గ్రామ సంఘం లీడర్ల కు వివోఏలకు అప్పగించారు అంగన్వాడి సెంటర్లో తెరవడం అయినది గవర్నమెంట్ ఆదేశాల మే రకు.వంట వండడానికి గ్రామ సంఘం లీడర్లను నియమించారు అంగన్వాడీ వర్కర్లు వాళ్ళ జీతాల కొరకు ధర్నా చేయడానికి వెళ్లినందున వారి పనులను గ్రామంలోని గ్రామ సంఘాలకు అప్పజెప్పారు చిన్న పిల్లలకు గుడ్లు మురుకులు పాలు పెట్టాలని చైల్డ్ హెల్ప్ లైన్ కేసు వర్కర్ ఎస్ ప్రమీల వీరికి చెప్పడం జరిగింది అదేవిధంగా భోజనం కూడా వండి పెట్టాలని వీరికి చెప్పడమైనది మేము మాకు వంట వనీడడానికి ఏమైనా ఇస్తారని గ్రామ సంఘం లీడర్లు మానస కవిత అడిగినారు అన్ని మండలాలను ఏ విధంగా అయితే ఇస్తారో మీకు కూడా ఇస్తామని వీరికి చెప్పడం అయినది ప్రతి గ్రామంలో ఈరోజు అంగడి సెంటర్లను మూసి ఉన్న సెంటర్లను ఈరోజు వీరి సమక్షంలో తెరవడం అయినది గ్రామ సంఘం లీడర్లు మేము నాణ్యతగా వనీడి పిల్లలకు పెడతామని చెప్పడమైనది.

# నిర్మాణ కూలీలుగా మారిన విద్యార్థులు

**నల్గొండ**

నల్లగొండ జిల్లా కనగల్ మండలంలోని చర్లగౌరారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల నిర్వాకం బయట పడింది. పలకా బలపం పట్టించాల్సిన చిట్టి చేతులతో ఏకంగా ఇటుకలు మోయించారు సదరు ఉపాధ్యాయులు. విద్యార్థులకు విద్యాబుద్దులు చెప్పాల్సింది పోయి, వారిని కూలీలుగా మార్చారు. కాసులకు కక్కుర్తి పడి చిన్నారులను బానిసలను చేశారు. మానవత్వం మరిచి, సభ్యసమాజం తలదించుకునేలా ప్రవర్తించారు. ప్రహరీ గోడ నిర్మాణానికి వచ్చిన ఇటుకలను మోయడానికి.. కేవలం 500 రూపాయల ఖర్చు చేస్తే కూలీలు దొరికే వారు. ఆ డబ్బు మిగిలించు కోవడం కోసం.. ఏకంగా విద్యార్థులనే కూలీలుగా మార్చారు ప్రభుత్వ ఉపాధ్యాయులు. ఎంతగానో కలచి వేస్తున్న ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. విద్యార్థులతో వెట్టి చాకిరి చేయించిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్ పేరెంట్స్ నుంచి వినబడుతుంది. కలచి వేస్తున్న ఘటనను బాలల హక్కుల సంఘాలు, పేరెంట్స్ తీవ్రంగా ఖండిస్తున్నారు.

# అర్హతే ప్రామాణికంగా వైయస్సార్ నూతన పెన్షన్ పంపిణీ.

**దుంబ్రిగుడ**

మండలంలోని కొల్లాపూటు పంచాయితీ సచివాలయం కేంద్రంలో స్థానిక సర్పంచ్ పి. రామ్మూర్తి ఆధ్వర్యంలో నూతనంగా మంజూరైన వైయస్సార్ పింఛన్లు అర్హతే ప్రమాణికంగా అర్హులైనల బ్ధిదారులకు సర్పంచ్ చేతుల మీదిగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన మాట కట్టుబడి ఆరు మాసాల ఒకసారి నూతన పింఛన్లు మంజూరు చేస్తున్నారన్నారు. పంచాయితీ పరిధి పలు గ్రామాల్లో ఉన్న అర్హులైన లబ్ధిదారులకు 12 మందిని నూతనంగా పింఛన్లు మంజూరు కావడం జరిగిందన్నారు. ప్రతి నెల ఒకటవ తేదీన గ్రామ వాలంటీర్లు ఉదయాన్నే లబ్ధిదారుల ఇంటికి వెళ్లి తలుపు తట్టి పింఛన్లు అందిస్తున్నారని తెలిపారు. అతి త్వరలో ఈ పింఛన్ కానుక ముఖ్యమంత్రి రూ. 3000 అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ ఎస్.రాజ్ కుమార్, ఉప సర్పంచ్ వి. భీమన్న,వార్డు సభ్యులు రాజు, సుందర్, జగబంధు, కృష్ణ, సచివాలయం సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా మంజూరైన పెన్షన్ల పంపిణీ

**జగ్గంపేట**



అర్హతే ప్రామాణికంగా కుల,మత, పార్టీలకతీతంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత సీఎం జగన్మోహన్రెడ్డికి దక్కుతుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. కాకినాడ జిల్లా కిర్లంపూడి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ తోట రవి అధ్యక్షతన జరిగిన వైయస్సార్ ఫించను కానుకలో భాగంగా మండలంలో నూతనంగా మంజూరైన 419 పెన్షన్లను ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు చేతుల మీదుగా అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు ద్వారా నచ్చినవారికి పెన్షన్లు ఇచ్చేవారని కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అర్హతే ప్రామాణికంగా ఎటువంటి లంచాలకి తావు లేకుండా వాలంటీర్ వ్యవస్థ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి నేరుగా ఇంటికి అందచేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ జనపురెడ్డి బాబు,జడ్పీటీసీ తోట గాంధీ,తోట విష్ణుమూర్తి,ఎంపీడీవో బి.రాజేశ్వరరావు,మండల పార్టీ అధ్యక్షుడు దోమాల గంగాధర్,వైస్ ఎంపీపీ బొడ్డేటి గణపతి,వైస్సార్సీపీ నాయకులు సూతి శ్రీను,పట్టు చంటిబాబు,సరిసే సంతోష్,గరగ గోవింద్,బొజ్జపు శ్రీనివాస్,బండారు ప్రసాద్,రాపేటి ప్రసాద్,నంది బాలకృష్ణ,ఆళ్ల బాబులు,ఆడారి గంగబాబు,పీలా సుబ్రహ్మణ్యం, అడబాల శ్రీను,అడబాల కొండబాబు,అరీసా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# టెట్‌కు సర్వం సిద్ధం

**నాగర్ కర్నూల్**

ఉపాధ్యాయ ఉద్యోగాలకు ప్రధానమైన ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) నాగర్ కర్నూలు జిల్లాలో ఈ నెల 15న శుక్రవారం నిర్వహించనున్న టెట్ పరీక్షకు సంబంధించిన 36 పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లను పూర్తి చేసినట్లు టెట్ జిల్లా అబ్జర్వర్ రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ఉషారాణి తెలిపారు.గురువారం నాగర్ కర్నూల్ డి ఈ ఓ కార్యాలయంలో చీఫ్ సూపరిండెంట్లు, డిపార్ట్మెంట్ల అధికారులకు పరీక్షకు సంబంధించిన మెటీరియల్ పంపిణీ కార్యక్రమాన్ని డీఈఓ గోవిందరాజులుతో కలిసి ఆమె పరిశీలించారు.సిబ్బంది నియామకం తదితర అంశాలపై సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు.పరీక్షలు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని చీఫ్ సూపర్డెంట్లను ఆమె ఆదేశించారు. ఏ చిన్న పొరపాటు జరిగిన అందుకు చీఫ్ సూపరిండెంట్ లే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ......ఉపాధ్యాయ ఉద్యోగాలకు ప్రధానమైన ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) జిల్లాలో ఈ నెల 15న శుక్రవారం నిర్వహించనున్న టెట్ పరీక్షకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేసామని తెలిపారు. టెట్ కోసం జిల్లాలో పేపర్-1, పేపర్-2కు మొత్తం 36 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా 8539 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు ఆమె తెలిపారు. గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని ఆమె సూచించారు. పేపర్ 1 ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు,పేపర్ 2 మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్నట్లు తెలిపారు.డి ఓ గోవిందరాజులు మాట్లాడుతూ....ఉపాధ్యాయ అర్హత పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు. టెట్ నిర్వహణకు 24 మంది అభ్యర్థులకు ఒక ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. 36డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, 36 చీఫ్ సూపరింటెండెంట్, మంది హాల్ సూపరింటెండెంట్, 6 ఫ్లయింగ్ స్కాడ్స్ నియమించగా, ఒక్కో పరీక్షా కేంద్రంలో 240 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత శాఖకు జిల్లా కలెక్టర్ ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని, కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నారు. అభ్యర్థులు తమ హాల్‌టికెట్లలో పేరు, పరీక్షా కేంద్రాల చిరునామా తదితర పొరపాట్లు ఉంటే హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు. హాల్‌టికెట్‌పై అభ్యర్థి ఫొటో, సంతకం తప్పనిసరిగా ఉండాలని, లేనివారు గెజిటెడ్ అధికారితో ధ్రువీకరణ పత్రం తీసుకోవాలని తెలిపారు.నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలో 22 పరీక్ష కేంద్రాల్లో 5280 మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారు.బిజినపల్లి మండల కేంద్రంలో 6 పరీక్ష కేంద్రంలో 1440 మంది అభ్యర్థులు అచ్చంపేటలో ఆరు పరీక్ష కేంద్రాల్లో 1440 మంది అభ్యర్థులు కల్వకుర్తి లో 2 పరీక్షా కేంద్రాల్లో 379 మంది అభ్యర్థులు టెట్ పరీక్షలకు హాజరుకానున్నట్లు డిఇఓ తెలిపారు.ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నాగరాజ్, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రవి యాదవ్, శ్రీనివాస చారి సిబ్బంది వెంకట్, సాయి, సునీల్, పవన్, కృష్ణ, చీఫ్ సూపర్డెంట్లు డిపార్ట్మెంటల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టం ఒకరిది...... ప్రచారం. మరొకరిది

**చంద్రబాబు కృషితో అవార్డు వస్తే ఆయన్ను జైల్లో పెట్టి తానే సాధించినట్లు జగన్మోహన్ రెడ్డి గొప్పలు**

**2019 లో నైపుణ్య శిక్షణ ఉపాధి కల్పనకు ఏపీకి బంగారు పథకం**

**నాలుగేళ్లుగా వరుసగా దేశంలో అగ్రస్థానంలో రాష్ట్రం**

**చంద్రబాబు నేరం రుజువు కాకపోతే చెంప దెబ్బలు వేసుకుంటావా**

**జగన్మోహన్ రెడ్డికి బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ సూటి ప్రశ్న**

**బాబుతో నేను దీక్షలో విజయమ్మ మాటల తూటాలు**

**వై నాట్ బద్వేల్ ఎన్నికల్లో బద్వేల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేయడం కాయం**

**బద్వేలు**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన కృషికి అవార్డు వస్తే ఆ తర్వాత వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన వల్లే వచ్చినట్లుగా గొప్పగా ప్రచారం చేసుకుంటే ఆయన్ను ఏమంటారు? దేశంలో మొదటి స్థానంలో నిలబెట్టిన చంద్రబాబు నాయుడు ను జైల్లో పెట్టి సిగ్గుమాలి ఆయన వల్లే అవార్డు వచ్చినట్లు ఇప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజకీయంగా దిగజారి అవార్డు తీసుకోవడం సిగ్గుమాలిన చర్యని బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ దుయ్యబట్టారు. బాబుతో నేను కార్యక్రమ దీక్షలు గురువారం బద్వేల్ లో రెండో రోజు నిర్వహించారు. ఈ దీక్షలలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆమె కుమారుడు తెలుగుదేశం పార్టీ యువనేత రితేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ దీక్షలు సాగుతున్నాయి. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ దేశంలోనే జగన్మోహన్ రెడ్డి లాంటి దిగజారుడు ముఖ్యమంత్రి లేడని అన్నారు. అసలు విషయం తెలిస్తే రాష్ట ప్రజలే కాదు దేశ ప్రజలు కూడా ఛీ కొడతారు ప్రజలకు ఏమి తెలియదులే ఏమి చేసినా చెల్లుబాటు అవుతుంది అనే భ్రమలో ఇప్పటి ముఖ్యమంత్రి ఉన్నాడు. జగన్ మోహన్ రెడ్డి ప్రచారం చూసి అందరూ ఆశ్చర్య పోతున్నారు. 2019 నవంబర్లో అత్యుత్తమ నైపుణ్య శిక్షణ ఇస్తున్న రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ జాతీయస్థాయిలో బంగారు పతకం అందుకుంది. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచేందుకు వీలుగా నైపుణ్యాభివృద్ధి శిక్షణలో ఉత్తమ విధానాలు అవలంబించే రాష్ట్రాలకు అసోసియేటెడ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీస్ ఆఫ్ ఇండియా ఈ అవార్డులు ఇచ్చింది. ఉత్తమ శిక్షణ ఇస్తున్న రాష్ట్రాల కేటగిరిలో 2019 లో మొదటి స్థానంలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నిలిచింది. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఏమాత్రం సిగ్గు లేకుండా తానే అవార్డుకు అర్హులని చెప్పుకుంటూ అవార్డు తిరుగుతున్నాడు. రాష్ట్రానికి రెండుసార్లు ఈ అవార్డులు వచ్చాయి. దీంతోపాటు ఉద్యోగ అర్హత నైపుణ్యాలు ఉన్న యువతను అందించే రాష్ట్రాల్లో 2018-19 వరకు అగ్రస్థానంలో ఆంధ్రప్రదేశ్ నిలవడం విశేషం ఇంతటి కృషి చేసిన చంద్రబాబు నాయుడు ను జైల్లో పెట్టడం ఎంతవరకు సమంజసమని విజయమ్మ సూటిగా ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు తప్పులు లేవని రుజువైతే చెంపలు వాయించుకుంటావా అని జగన్మోహన్ రెడ్డి నీ ఆంపర్భించారు.ఒక్క రూపాయి కూడా చంద్రబాబు మళ్లించలేదని ఆమె అన్నారు. అవినీతిపరుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం ఇలాగే ఉంటుందని ఆమె పేర్కొన్నారు. స్కిల్ కుంభకోణం పేరుతో కుట్ర చేశారు. ఎన్నికలు దగ్గర పడుతున్న సమయములో తప్పుడు కేసుతో చంద్రబాబును జైలుకు పంపితే తెలుగుదేశం పార్టీ బలహీనపడుతుందని భావించారు. సవాలు చేస్తున్న 371 కోట్ల రూపాయల ఒక్క రూపాయి కూడా అవినీతి జరిగినట్లు రుజువు చేస్తే మా పార్టీ దేనికైనా సిద్ధంగా ఉంది. లేకపోతే వైకాపా నాయకులంతా ప్రజల ముందు నిల్చోని చెంప దెబ్బలు వేసుకుంటారా అని విజయమ్మ ప్రశ్నించారు. నీ తండ్రి ముఖ్యమంత్రిగా ఉంటే ప్రభుత్వ ఆర్డర్ ల్యాండ్ బెన్ఫిట్ ఏది వచ్చిన భారతి సిమెంట్ సాక్షి లబ్ధి పొందాయి. స్కిల్ డెవలప్మెంట్ దేశంలోనే మొదటి స్థానంలో నిలుచిందని ఈ ఘనత చంద్రబాబు ఘనత అని అన్నారు. కానీ జగన్మోహన్ రెడ్డి దిగజారి పోయి అవార్డు తీసుకోవడం సిగ్గు మాలిన చర్యని అన్నారు. దీక్షలో తెలుగుదేశం పార్టీ బద్వేలు గ్రామీణ అధ్యక్షుడు రవి కుమార్ రెడ్డి పోరుమామిళ్ల సర్పంచ్ సుధాకర్ నాయుడు బద్వేలు మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు రంతు గోపవరం మండల ఉపాధ్యక్షుడు రమణారెడ్డి అట్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి పోరుమామిళ్ల మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ నాయకురాలు ఝాన్సీ నరసింహనాయుడు పార్టీ నాయకులు సీనియర్ జర్నలిస్ట్ కెపిఎం భాస్కర్ పిల్లి భాస్కర్మిత్తి కాయల సునీత బత్తుల భద్రయ్య పెద్దిరెడ్డి రామకృష్ణారెడ్డి రిటైర్డ్ ఎస్సీ సోమేశుల ధనుంజయ కలసపాటి గోపాలమ్మ రైస్ మిల్ ప్రసాద్ మస్తాన్ బాబు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జగ్గంపేటలో కదం తొక్కిన మహిళలు

**చంద్రబాబుకు మద్దతుగా బోనాలు సమర్పణ**

**వందలాది మహిళలు నిరసన దీక్షలో కూర్చుని బాబుకు తోడుగా మేమున్నామంటూ నినాదాలు**

**ఎంతోమందికి ఉపాధి కల్పించిన స్కిల్ డెవలప్మెంట్ అనే దొంగ కేసుతో చంద్రబాబును ఇరికించారు. -జ్యోతుల నెహ్రూ**



**కాకినాడ**

జగ్గంపేట నియోజకవర్గం లోని జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి, గోకవరం మండలం నుంచి వందలాదిగా మహిళలు జగ్గంపేట రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం చేరుకుని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో బోనాలు, నల్లజెండాలు, టిడిపి జెండాలు, బాబుతో నేను ప్లే కార్డులు పట్టుకుని నిరసన ర్యాలీ చేసుకుంటూ చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జగ్గంపేట దేవి సెంటర్లో గల దుర్గామాతకు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రిలే నిరాహార దీక్ష శిబిరంలో పాల్గొని చంద్రబాబుకు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ చదువుకున్న చదువుకు వృత్తి విద్య కోర్సులు నేర్పిస్తే వారికి ఉన్నతమైన ఉద్యోగాలు వస్తాయని గుజరాత్ రాష్ట్రంలో అమలవుతున్న స్కిల్ డెవలప్మెంట్ తీసుకుని 90% బయట వ్యక్తులు పెట్టుబడితో 10% ప్రభుత్వ పెట్టుబడితో అనేకమంది యువతకు వృత్తి విద్య కోర్సులు నేర్పించి అనేకమంది భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తే దానిని అడ్డుపెట్టుకుని తప్పుడు కేసులు పెట్టి చంద్రబాబుని ఇరికించడం చాలా దారుణమని అన్నారు. ఈ నాలుగు సంవత్సరాలలో ఎక్కడైనా వృత్తి విద్యా శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయలేదని ఆయన ప్రశ్నించారు. వ్యవస్థలను మేనేజ్ చేసి ఈ తప్పుడు కేసులో ఇరికించి జైల్లో పెట్టడం జరిగిందని కడిగిన ముత్యముల తొందర్లోనే ఆయన బయటకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు, నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు, మహాశక్తి మహిళా కమిటీ, కోట సత్యవతి, పోలినాటి ధర్మానందకుమారి, నకిరెడ్డి సూర్యవతి, గుమ్మల్ల అనంతలక్ష్మి, ఎల్లాటి అమ్మాజీ, రాపాక లక్ష్మి, గొల్లవిల్లి శ్రీదేవి, తిప్పన సత్యవతి, గెద్దాడ సత్యవేణి, చెక్క మరియ, గుండుపల్లి సుజాత, కడారి లక్ష్మి,, గొల్లవిల్లి వరలక్ష్మి, సలాపు గంగాభవాని, గుడాల శ్రీలత, క్లస్టర్ ఇన్చార్జులు, నాలుగు మండలాల్లోని మహిళా ప్రజాప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు

# సీట్ల సర్దుబాటుపై చర్చ...

**భోపాల్ నుంచి బహిరంగసభలకు శ్రీకారం**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14:**

2024 పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపేలక్ష్యంగా ఇండియా కూటమి వ్యూహాలు రచిస్తోంది. వచ్చే ఎన్నికల్లో గెలిచి...సత్తా చాటాలని విపక్షాలు భావిస్తున్నాయి. ఇండియా కూటమి సమన్వయ కమిటీ తొలి సమావేశంలో సీట్ల పంపకంపై దృష్టిపెట్టింది. సీట్ల సర్దుబాటుపై చర్చలు ప్రారంభించాలని కూటమి సమన్వయ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకుంది. రాష్ట్రాల వారీగా సీట్ల పంపకంపై ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్చలు ప్రారంభించడానికి సిద్ధమైంది. అతి త్వరలోనే సీట్ల షేరింగ్ పై నిర్ణయానికి రావాలని కూటమి పార్టీలు నిర్ణయించాయి. 12 పార్టీల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఎన్?సీపీ అధినేత శరద్ పవార్ ఢిల్లీ నివాసంలో...ఇండియా కూటమి సమన్వయ కమిటీ తొలి సమావేశం నిర్వహించింది. పార్టీల మధ్య సీట్ల పంపకం ప్రక్రియ వెంటనే ప్రారంభించనున్నట్లు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు. వీలైనంత త్వరగా దీనిపై పార్టీలు నిర్ణయానికి వస్తాయన్నారు. దేశవ్యాప్తంగా బీజేపీకి వ్యతిరేకంగా సాధ్యమైనన్ని నియోజకవర్గాల్లో ఇండియా కూటమి తరఫున ఒకర్నే నిలబెట్టాలని నేతలు భావిస్తున్నారు. సీట్ల పంపకం ఫార్ములాపై వెంటనే ఓ నిర్ణయానికి రావాలని కూటమిలోని కొందరు నేతలు పట్టుబట్టారు. దీనిపై నిర్ణయానికి రావాలంటే...పార్టీలన్నీ త్యాగాలు చేయాల్సి ఉంటుందని కొందరు నేతలు సమావేశంలో స్పష్టం చేశారు. మహారాష్ట్ర, తమిళనాడు, బిహార్?లో సీట్ల పంపకంపై ఇబ్బంది లేదు. పంజాబ్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్ లోనే అభ్యంతరాలు ఉన్నాయి. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది ఇండియా కూటమి. దేశవ్యాప్తంగా కూటమి తరఫున భారీ బహిరంగ సభలు నిర్వహించేందుకు రెడీ అవుతోంది. తొలి సభను అక్టోబర్? తొలి వారంలో భోపాల్?లో నిర్వహించనున్నారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, బీజేపీ సర్కారు అవినీతిపై ప్రధానంగా దృష్టిసారించాలని నిర్ణయించారు. కులగణన అంశాన్ని లేవనెత్తాలని ఇండియా కూటమి డిసైడయింది. మీడియా సమావేశాలకు సంబంధించి ఓ సబ్?గ్రూప్?ను ఏర్పాటు చేయాలని సమన్వయ కమిటీ నిర్ణయించింది. ఏఏ న్యూస్ యాంకర్ల కార్యక్రమాల్లో ఇండియా కూటమి నేతలు పాల్గొనకూడదనే విషయంపై ఈ సబ్ గ్రూప్ నిర్ణయించనుంది. టీఎంసీ ప్రతినిధిగా అభిషేక్ బెనర్జీ సమావేశానికి రాలేకపోయారు. బీజేపీ ప్రతీకార రాజకీయాల్లో భాగంగా ఎన్?ఫోర్స్?మెంట్ డైరెక్టరేట్ ఆయనకు సమన్లు ఇవ్వడంతో ఆయన రాలేకపోయారు. 2024 ఎన్నికల్లో ఎన్?డీఏను ఢీకొట్టేందుకు కసరత్తు చేస్తున్న విపక్ష పార్టీల బలం.. బీజేపీ ప్రభుత్వాన్ని ఆందోళనకు గురిచేస్తోందని కూటమి నేతలు వ్యాఖ్యానించారు. విపక్ష కూటమి ఎంత పుంజుకుంటే బీజేపీ ప్రభుత్వం అంతలా ప్రతిపక్ష నాయకులపై దాడులకు దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతుందని ఆరోపించారు. కేంద్రంలో తొమ్మిదేళ్లుగా అధికారంలో ఉన్న నిరంకుశ ప్రభుత్వం నిష్క్రమణకు కౌంట్?డౌన్? ప్రారంభమైందని చెబుతున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా రోడ్‌మ్యాప్‌ను ఖరారు చేయనున్నారు. జుడేగా భారత్, జీతేగా ఇండియా అన్న నినాదంలో ప్రజల్లోకి వెళ్తోంది ఇండియా కూటమి. 140 కోట్ల మంది భారతీయులు మార్పును తీసుకురావాలన్నదే లక్ష్యమని కూటమి నేతలు ప్రకటించారు.

# 763లో 306 మందిపై క్రిమినల్ కేసులు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14:**

దేశంలో ఉన్న లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు మొత్తం 763 మందికి సంబంధించిన వివరాలు సేకరించి ఈ రిపోర్ట్‌ను అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ఏడీఆర్ తాజాగా విడుదల చేసింది. ఇందులో 40 శాతం మంది సిట్టింగ్ ఎంపీలపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయని వెల్లడించింది. ఇందులో 25 శాతం మందిపై హత్యలు, హత్యాయత్నాలు, కిడ్నాప్‌లు, మహిళలపై అత్యాచారాలు వంటి కేసులు ఉన్నాయని పేర్కొంది. మొత్తం 763 మంది సిట్టింగ్ ఎంపీలలో 40 శాతం అంటే 306 మంది పార్లమెంటేరియన్లపై క్రిమినల్ కేసులు ఉన్నాయని.. 25 శాతం అంటే 194 మంది సిట్టింగ్ ఎంపీలపై హత్య, హత్యాయత్నం, కిడ్నాప్, మహిళలపై లైంగిక నేరాలకు సంబంధించి తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయని తెలిపింది. అయితే ఈ వివరాలను స్వయంగా ఆయా ఎంపీల వద్ద నుంచి తీసుకుని ఏడీఆర్ మంగళవారం ఒక రిపోర్ట్‌ను విడుదల చేసింది.అయితే లోక్‌సభ, రాజ్యసభల్లో కలిపి ఉన్న 776 సీట్లలో 763 మంది సిట్టింగ్ ఎంపీలు.. ఎన్నికల్లో పోటీ చేసేముందు అందించిన నామినేషన్ పత్రాల్లో ఉన్న వివరాలతో ఏడీఆర్ నివేదిక వెలువరించింది. ఇక కేరళ నుంచి ఉన్న 29 మంది ఎంపీల్లో 23 మందిపై.. బిహార్‌లో ఉన్న 56 మందిలో 41 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. మహారాష్ట్రలోని 65 మంది ఎంపీల్లో 37 మందిపై.. ఇక తెలంగాణలోని 24 మంది ఎంపీల్లో 13 మందిపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఢిల్లీలోని 10 మంది ఎంపీల్లో ఐదుగురిపై కేసులు ఉన్నాయి. ఇక బిహార్‌లోని 28 ఎంపీలపై.. తెలంగాణలోని 9 మంది.. కేరళలోని 10 మంది.. మహారాష్ట్రలోని 22 మందిపై.. ఉత్తర్‌ప్రదేశ్‌లోని 108 మంది ఎంపీల్లో 37 మందిపై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నట్లు ఏడీఆర్ పేర్కొంది.ఇక పార్టీల వారీగా చూసుకుంటే బీజేపీలోని 385 ఎంపీల్లో 139 మందిపై.. కాంగ్రెస్‌లోని 81 ఎంపీల్లో 43 మందిపై.. టీఎంసీలోని 36 మందిలో 14 ఎంపీలపై ఆర్జేడీలోని ఆరుగురిలో ఐదుగురిపై.. సీపీఎంలోని 8 మందిలో ఆరుగురిపై.. ఆప్‌లోని 11 మందిలో ముగ్గురు ఎంపీలపై.. వైసీపీలోని 31 మందిలో 13 ఎంపీలపై ఎన్సీపీలోని 8 మందిలో ముగ్గురు ఎంపీలపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు తెలిపింది.ఇక ఆస్తుల విషయానికి వస్తే అత్యధిక ఆస్తులు ఉన్న రాష్ట్రంగా 24 ఎంపీలుగా తెలంగాణ నిలిచింది. తెలంగాణలోని ఎంపీల సగటు ఆస్తులు రూ. 262.26 కోట్లు అని పేర్కొంది. ఏపీలోని 36 ఎంపీల సగటు ఆస్తులు రూ. 150.76 కోట్లు.. పంజాబ్‌లోని 20 ఎంపీల సగటు ఆస్తులు రూ. 88.94 కోట్లు ఉన్నట్లు తెలిపింది. ఇక ఎంపీల అత్యల్ప సగటు ఆస్తులు గల రాష్ట్రంగా లక్షద్వీప్ ఉంది. అందులోని ఒక ఎంపీ ఆస్తి రూ. 9.38 లక్షలు. ఇక పార్టీల వారీగా చూస్తే.. బీజేపీలోని 385 మంది ఎంపీల్లో ఒక్కోక్కరి సగటు ఆస్తులు రూ. 18.31 కోట్లు కాగా.. 81 మంది కాంగ్రెస్ ఎంపీల సగటు ఆస్తులు రూ. 39.12 కోట్లుగా తేలింది. మరోవైపు.. 31 మంది వైసీపీ ఎంపీల సగటు ఆస్తుల విలువ రూ. 153.76 కోట్లు కాగా.. 16 మంది బీఆర్ఎస్ ఎంపీల సగటు ఆస్తుల విలువ రూ. 383.51 కోట్లుగా ఉందిఇక ఉభయసభల్లో ఉన్న 53 మంది బిలియనీర్ ఎంపీల్లో.. తెలంగాణలో ఏడుగురు, ఆంధ్రప్రదేశ్‌లో 9, ఢిల్లీలో ఇద్దరు, పంజాబ్‌లో నలుగురు, ఉత్తరాఖండ్‌లో ఒకరు.. మహారాష్ట్రలో ఆరుగురు, కర్ణాటకలో ముగ్గురు బిలియనీర్లు ఉన్నారు. వీరికి ఒక్కొక్కరికీ రూ. 100 కోట్ల కంటే ఎక్కువ విలువైన ఆస్తులు ఉన్నాయని ఏడీఆర్ నివేదిక వెల్లడించింది. ఇక రెండు సభల్లో ఉన్న 763 మంది సిట్టింగ్ ఎంపీల మొత్తం ఆస్తుల విలువ రూ. 29,251 కోట్లుగా ఉందని తెలిపింది. బీజేపీకి చెందిన 385 మంది ఎంపీల ఆస్తుల విలువ రూ. 7,051 కోట్లు కాగా.. 16 మంది బీఆర్ఎస్ ఎంపీలకు రూ. 6,136 కోట్లు.. 31 మంది వైసీపీ ఎంపీలకు రూ. 4,766 కోట్లు.. 81 మంది కాంగ్రెస్ ఎంపీలకు రూ. 3,169 కోట్ల ఆస్తులు ఉన్నయని ఏడీఆర్ నివేదిక వివరాలు వెల్లడించింది.

# కోల్ కత్తాలో అండర్ వాటర్ మెట్రో

**కోల్ కత్తా, సెప్టెంబర్ 14:**





భారతదేశంలో మెట్రో రైళ్లు వంతెనపై నుండి వెళ్లటం చూశారు. భూగర్భంలోంచి వెళ్లడం చూశారు. అయితే అది నీటి కిందకు వెళ్లడం చూశారా.? అవును మీరు చదివింది నిజమే..మన దేశంలో త్వరలోనే నీటి అడుగున ప్రయాణించే మెట్రోరైలు అందుబాటులోకి రానుంది. డిసెంబరు నుండి కోల్‌కతాలో భారతదేశపు మొట్టమొదటి నీటి అడుగున నడిచే మెట్రో రైలు ప్రారంభంకానుంది. ప్రాజెక్టు చివరి దశ పనులు శరవేగంగా సాగుతున్నాయని, డిసెంబర్ నాటికి మొదటి లైన్ సిద్ధం అవుతుందని కోల్‌కతా మెట్రో రైల్ కార్పొరేషన్ తెలిపింది.నగరం తూర్పు-పశ్చిమ భాగాన్ని కలిపే మార్గం మొత్తం 16 కి.మీ. ఈ మార్గం నీటి అడుగున 4.8 కి.మీ మాత్రమే నడుస్తుంది. ఎస్ప్లానేడ్ ప్రాంతాన్ని హౌరా స్టేడియంతో కలుపుతుంది. ఈ మార్గం అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రతి 12 నిమిషాలకు ఒక మెట్రో రైలు ఈ మార్గంలో నడుస్తుంది.రైల్వే సేఫ్టీ కమిషనర్ నవంబర్ చివరిలో ఎస్ప్లానేడ్ ? హౌరా మైదాన్ మార్గాన్ని తనిఖీ చేస్తారు. ఆ తర్వాత ఈ మార్గంలో మెట్రో సేవలు ప్రారంభమవుతాయి. రైల్వే ట్రాక్‌లు నీటిలో ఉన్నందున రైల్వే సేఫ్టీ కమిషనర్‌తో తనిఖీలు తప్పనిసరి. ఎలాగైనా డిసెంబర్ నెలాఖరులోగా మెట్రో సేవలు ప్రారంభమవుతాయని కోల్ కతా మెట్రో రైల్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీవద్స విశ్వాసం వ్యక్తం చేశారఏప్రిల్ 13న ఎస్ప్లానేడ్-హౌరా మైదాన్ మధ్య ట్రయల్ రన్ ప్రారంభమైంది. సెంట్రల్ పార్క్ నుండి తీసుకువచ్చిన రెండు కోచ్‌ల రైలు ప్రస్తుతం హౌరా మైదాన్‌లో రైలును ఆపడానికి తగిన సౌకర్యాలు లేకపోవడంతో సాల్ట్ లేక్ వద్ద ఆగిపోయింది. ఈ హైటెక్ కోచ్‌లకు తరచుగా మెయింటెనెన్స్ అవసరం కాబట్టి, వాటిని వారానికి ఒకసారి సెంట్రల్ పార్క్ డిపోకు తీసుకురావాలి. డిసెంబర్ నాటికి తూర్పు వైపు సొరంగం సిద్ధం కాకపోతే సెంట్రల్ డిపో నుంచి ప్రతి వారం ఈ రైలును తీసుకురావడం చాలా కష్టమైన పనిగా మారుతుందని అంటున్నారు.

తూర్పు-పశ్చిమ మార్గంలో పునాది పనులు చాలా క్లిష్టంగా ఉండడంతో ఈ జాప్యం జరుగుతోందని చెబుతున్నారు. మరియు 2.4ఎఎ సీల్దా-ఎస్ప్లానేడ్ విభాగం చాలా సవాలుగా ఉంది. కొండచరియలు విరిగిపడటం వల్ల కొన్ని అడ్డంకులు ఏర్పడ్డాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు నార్వేకు చెందిన జియో ఫ్రాస్ట్ అనే కంపెనీతో ఐఓఖీఅ చేతులు కలిపింది. దీనితో, నీటి మట్టం, భూమిని గడ్డకట్టడం ద్వారా మైక్రో టన్నెల్స్ సులభంగా నిర్మించవచ్చు. మైనింగ్‌లోకి నీరు చేరకుండా అనేక సేఫ్టీ ఫీచర్లను ఏర్పాటు చేశామని, నీటి ప్రవాహాన్ని నియంత్రించేందుకు యాష్, సిలికా కాంపౌండ్స్‌ను వినియోగించామని శ్రీవత్స తెలిపారు.

# పాపం...చికోటి ప్రవీణ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 14:**

ఐపీలకి కెసినో ఆటలను ఆర్గనైజ్ చేస్తున్నాడంటూ ఏడాది క్రితం మొదటిసారి వార్తల్లో కనిపించారు చికోటి ప్రవీణ్. ఈడీ రెయిడ్ల జమానా కాబట్టి ఆ కొత్త పేరు పై సర్వత్రా ఆసక్తిరేగింది. ఓ నెలరోజుల హైడ్రామా తర్వాత చికోటికి క్లీన్ చిట్ ఇచ్చి వదిలేసారు ఈడీ వారు. అప్పటినుంచి చికోటి తరచూ వార్తల్లో ఉండటం జరుగుతోంది. ప్రవీణ్ ఫామ్ హౌస్‌లో కాస్ట్లీ జంతువులు, యాంటిక్ కలెక్షన్లు, కొండచిలువలు గట్రా పెంచుతున్నాడు అంటూ చాలా విడియోలు బయటికి వచ్చాయి.అక్కడి నుంచి ఓ రెండు నెలల తర్వాత సడెన్‌గా వచ్చిన ఫేమ్‌ని యుటిలైజ్ చేసుకోవాలి అనుకున్నారో ఏమో.. రాజకీయ రంగప్రవేశానికి పావులు కదిపారు. అప్పటివరకూ ప్రవీణ్ వెనుక టీయారెస్ వాళ్ళ అంగబలం ఉందంటూ ప్రచారాలు జరిగాయి. ప్రవీణ్ గులాబీ పార్టీలోకి వెళ్తాడు అనుకున్నారు అందరూ. ఈడీ ఇష్యూ తర్వాత ఆ సంబంధాలు తెగినట్టున్నాయి కాబోలు.. ప్రవీణ్ హిందుత్వ స్టాండ్ ఎత్తుకున్నారు. మైనారిటీ అపీస్మెంట్‌తో నడుస్తున్న ప్రస్తుత ప్రభుత్వ తీరువల్ల రాష్ట్రంలో హిందూవాదం రైజింగ్‌లోకి వచ్చింది. చికోటి కెసినో చర్చలు సద్దుమణగక ముందే ప్రవీణ్.. హిందు కార్యకర్తలకు తాను అండగా ఉంటానంటూ ప్రకటనలు చేశారు. కేసుల్లో ఇరుక్కునవాళ్ళకు బెయిల్స్ ఇప్పిస్తా అని పలికి ఓ వర్గం యువకులను అమాంతం ఆకట్టుకున్నారు.నాటి నుంచి నేటివరకూ ప్రభుత్వ ఒత్తిళ్ళను తట్టుకుంటూ కెసినో వ్యవహారాన్ని జాగ్రత్తగా నడుపుకుండా పకడ్బందీగా నడుచుకొస్తున్నారు. ఏనాడైతే ప్రవీణ్ హిందుత్వ నినాదాన్ని ఎత్తుకున్నారో.. ఆనాడే అందరూ అతను బిజేపి లోకి వెళ్తారు అని అనుకున్నారు. తన ఉనికిని హెచ్చించుకోడానికి ప్రవీణ్ అప్పుడప్పుడూ ర్యాలీలు తీస్తూ, కొన్ని జిల్లా కేంద్రాలలో సభలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్ సభ్యత్వాన్ని బిజేపి పార్టీ రద్దు చేసిన తర్వాత చికోటి ప్రవీణ్ ర్యాలీగా వెళ్ళి ఓదార్చి వచ్చారు. ఇవాళ కాకపోతే రేపోమాపో చికోటి బిజేపిలోకి వెళ్తారు అని అనుకుంటున్న సందర్భంలో.. నిన్న బిజేపి స్టేట్ ఆఫీస్‌లో అతనికి చుక్కెదురైంది. ఏ కారణంతో అతని జాయినింగ్ ఆపారో (వాయిదా పడింది అని చెప్తున్నారు) కానీ.. అతను బిజేపిలో చేరాలంటే చాలానే అడ్డంకులు ఉన్నాయనేది స్పష్టమైంది. జోరుగా ర్యాలీతో వెళ్ళిన ప్రవీణ్.. జరిగిన పరిణామానికి ఖంగుతిన్నారు. కానీ కార్యకర్తలు నీరసబడకుండా కొన్నాళ్ళు ఆగి తిరిగి వద్దాం అని వాళ్ళకి భరోసా ఇచ్చే ప్రయత్నం చేసారు

# ప్రతిపక్ష పాత్రలో ప్రతిపక్ష పార్టీలు విఫలం

**-పిల్లల చదువులపై నిర్లక్ష్యంచేస్తే సహించేది లేదు**

**-సింగరేణికి సహకరిస్తున్నా పిల్లల భవిష్యత్‌ను పట్టించుకోరా**

**-నెల రోజుల్లోగా పాఠశాలలో సకల సౌకర్యాలు కల్పించాలే**

**-సంస్థకు జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ హెచ్చరిక**

**మంథని**



సమస్యల పరిష్కారంలో ప్రతపక్ష పాత్ర పోషించాల్సిన ప్రతిపక్ష పార్టీలు పూర్తిగా విఫలం అయ్యాయని బీఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు.గురువారం రామగుండం రీజియన్-3 ఏరియా పరిధిలోని రామగిరి మండలం సెంటనరీకాలనీలోని సింగరేణి సంస్థ నుంచి లీజుకు తీసుకొని వాణి సెకండరీ స్కూల్ వారు నిర్వహించే పాఠశాలను ఆయన సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ సింగరేణి సంస్థ లీజుకు తీసుకొని వాణి సెకండరీ స్కూల్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే పాఠశాలలో కనీస వసతులు లేకుండా విద్యార్థులను గాలికి వదిలేశారని ఆయన ఆరోపించారు. అవగాహన లేకుండా పిల్లలకు మంచి సౌకర్యాలు కల్పించడంలో సంస్థలు పూర్తిగా విఫలం అయ్యాయని ఆయన విమర్శించారు. సింగరేణి సంస్థ పరిధిలో ఓసీపీలు, గనుల నడువడానికి తాము సంపూర్ణ సహకారం అందిస్తున్నా మా పిల్లల చదువులపై సంస్థ నిర్లక్ష్యం చేయడం సహించరానిదన్నారు. ఈనాడు సింగరేణి సంస్థ జీఎంలు స్థానికంగా ఉంటున్నా ఇక్కడి పాఠశాల నిర్వహణపై దృష్టిసారించకపోవడం దురదృష్ట కరమన్నారు. సంస్థ ఉత్పత్తి లాబాల మీద చూపించే శ్రద్ధ ఉత్పత్తికి కారకులైన కార్మికుల పిల్లల భవిష్యత్‌పై చూపించకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. సింగరేణి సంస్థ పరిధిలోని ప్రతిపక్ష పార్టీల నాయకులు కార్మికుల పిల్లల భవిష్యత్ గురించి ఆలోచన చేయకపోవడం, ఇంత జరుగుతున్నా కనీసం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని, ప్రతిపక్షాలు సింగరేణి సంస్థకు అమ్ముడుపోయాయా అని ఆయన ప్రశ్నించారు. ప్రతి పక్షాలు పదవులు, అధికారం, ఓట్ల కోసమే ఆరాటపడుతున్నారే తప్ప కార్మికుల పిల్లలకు మంచి చదువులు అందించి వారి భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలని ఎందుకు ఆలోచన చేయడం లేదని ఆయన అన్నారు. తాము అధికారంలో ఉన్నా కార్మికుల పిల్లల భవిష్యత్ ఆలోచన చేసి ప్రతిపక్ష పాత్ర పోషించాల్సి వస్తోందన్నారు. నెల రోజుల్లోగా పాఠశాలలో సకల సౌకర్యాలు కల్పించేలా సింగరేణి సంస్థ చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళన, ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. అలాగే ఈ ప్రాంతంలో ప్రజాప్రతినిధులు, టీబీజీకేఎస్‌నాయకులు నిత్యం కార్మికుల బిడ్డలు చదువుకునే పాఠశాలను పర్యవేక్షించాలని, వసతుల కల్పనపై దృష్టిపెట్టాలని ఆయన స్పష్టం చేశారు.

# పాతబస్తీలో గ్యాంగ్ వార్....

**హైదరాబాద్, సెప్టెంబర్ 14:**

హైదరాబాద్ పాతబస్తీ గ్యాంగ్ వార్‌లకు, హత్యలకు అడ్డాగా మారిందని ఎప్పటినుంచో విమర్శలున్నాయి. పాతబస్తీ ప్రాంతాల్లో ఏదో ఓ నేరం వెలుగుచూస్తూనే ఉంటోంది. గత రాత్రి కూడా పాతబస్తీలో గ్యాంగ్ వార్ కలకలం రేపింది. ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. మృతి చెందిన వ్యక్తిని నజీర్ అహ్మద్ గా గుర్తించారు పోలీసులు. నజీర్ అహ్మద్.. రెండేళ్ల క్రితం జహీరాబాద్ లో విశాల్ షిండే అనే యువకుడి హత్య కేసులో ప్రధాన నిందితుడు. విశాల్ షిండే హత్య కేసులో నజీర్ అహ్మద్ సహా ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. తర్వాత జైలు నుంచి బయటకు వచ్చారు నజీర్ అహ్మద్. కంచన్‌బాగ్ పోలీసు స్టేషన్ పరిధిలోని హాఫీజ్ బాబా నగర్ లో నజీర్ అహ్మద్ ను కొందరు దుండగులు హత్య చేశారు. ఈ హత్యకు పాతకక్షలే కారణం అని పోలీసులు అనుమానిస్తున్నారు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందని పోలీసు అధికారులు తెలిపారు. ఛత్రినాక పోలీసు స్టేషన్ పరిధిలోని ఉప్ గూడ శివాజీ నగర్ ప్రాంతానికి చెందిన విశాల్ షిండే అనే 22 ఏళ్ల యువకుడు సెప్టెంబర్ 2020, 29న మొదట అదృశ్యానికి గురై ఆ తర్వాత హత్యకు గురైన విషయం తెలిసిందే. విశాల్ షిండే కనిపించడం లేదని అతని తల్లి కల్పన పోలీసులకు ఫిర్యాదు చేయగా.. సెప్టెంబర్ 30, 2020వ తేదీన ఛత్రినాక పోలీసులు ఫిర్యాదు నమోదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులకు 2020 అక్టోబర్ 1వ తేదీన జహీరాబాద్ అడవుల్లో విశాల్ షిండే హత్యకు గురి అయినట్లు సమాచారం అందిందిపోలీసులు జహీరాబాద్ ప్రాంతానికి చేరుకుని విశాల్ షిండే మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. విశాల్ షిండే మృతదేహాన్ని పోస్టు మార్టం కోసం జహీరాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ కేసులో నజీర్ అహ్మద్, జహీర్ సహా మరికొందరిని పోలీసులు అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మరికొందరి కోసం గాలింపు చేపట్టారు.28 ఏళ్ల నదీమ్ తాహే రియల్ ఎస్టేట్ వ్యాపారి. అయితే ఇతడు నిర్మల్ జిల్లా భైంసాకు చెందిన వాడు. సోదరి భర్త ఆరోగ్యం బాగాలేకపోవడంతో అతడి తల్లిదండ్రులు టోలిచౌక్ లోని వారి నివాసానికి వచ్చి ఉంటున్నారు. ఈక్రమంలోనే కొద్ది రోజుల క్రితం అతడి సోదరుడుతో పాటు నదీమ్ కూడా సోదరి ఇంటికి వచ్చారు. మంగళవారం రాత్రి టీ తాగేందుకు స్నేహితుడితో కలిసి బయటకు వెళ్లాడు. రాత్రి అవుతున్నా ఇంటికి రాకపోయే సరికి కుటుంబ సభ్యులు ఫోన్ చేశారు. ఫోన్ ఎత్తిన నదీమ్ తాహే.. ఓ దాబాలో భోజనం చేస్తున్నాను, త్వరగానే ఇంటికి వచ్చేస్తానని చెప్పాడు. అలా చెప్పి చాలా సమయం గడుస్తున్నా నదీమ్ ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు మరోసారి ఫోన్ చేశారు. అయితే నదీమ్ మాత్రం ఫోన్ లేపలేదు. ఇలా ఎన్నిసార్లు ఫోన్ చేసినా అతడు స్పందించలేదు.పోలీసులు అతడి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి విషయం చెప్పారు. రాత్రి తమతో చక్కగా మాట్లాడిన కుమారుడిని ఇంత దారుణంగా హత్య చేయడాన్ని తల్లిదండ్రులు జీర్ణించుకోలేకపోతున్నారు. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మృతుడి తండ్రి అబ్దుల్ ఖయ్యూం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# టీడీపీలో కనిపించని నెంబర్ 2

**గుంటూరు, సెప్టెంబర్ 14:**

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు నాయుడు అరెస్ట్, రిమాండ్‌పై జైలుకెళ్లి నాలుగు రోజులు గడిచిపోయాయి. మెల్లగా ఈ విషయంలో హడావుడి తగ్గిపోతోంది. బాబు అరెస్ట్‌తో టీడీపీకి సానుభూతి దక్కుతుందనే వాదనల్లో నిజమెంత, అసలు జగన్ వ్యూహం ఏమిటి..?టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అరెస్ట్, రిమాండ్ నేపథ్యంలో ఏపీ రాజకీయాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ అధ్యక్షుడిని అరెస్ట్ చేస్తే సానుభూతి వస్తుందని తెలిసినా ఏపీ ప్రభుత్వం వెనకాడకపోవడానికి కారణం ఏమిటన్నది అంతుచిక్కని ప్రశ్నగా మారింది. జగన్మోహన్ రెడ్డి అన్ని ఆలోచించుకున్న తర్వాతే చంద్రబాబు విషయంలో ముందడుగు వేశారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు జైలుకెళ్లి మూడ్రోజులు గడిచిపోయాయి. చంద్రబాబును కనీసం గృహ నిర్బంధంలో అయినా ఉంచాలని ప్రయత్నాలు జరుగుతునే ఉన్నాయి. సిద్ధార్థ లుథ్రా నేతృత్వంలోని టీడీపీ లీగల్ టీమ్‌లు ఏసీబీ కోర్టు, ఏపీ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేస్తూనే ఉన్నాయి. అయితే చంద్రబాబుకు ఊరట దక్కే పరిస్థితులు కనిపించడం లేదు. చంద్రబాబును వీలైనన్ని ఎక్కువ రోజులు జైల్లో ఉంచడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రచారం జరుగుతోంది.చంద్రబాబు జైలుకు వెళ్లిన తర్వాత రాష్ట్రం నిరసనలు హోరెత్తిపోతాయని టీడీపీ భావించింది. అయితే పోలీసుల ఆంక్షలు, నిర్బంధాలు, ముందస్తు అరెస్టులతో ముఖ్యమైన నాయకులు ఎవరు ఇళ్ల నుంచి అడుగు కూడా బయటపెట్టలేకపోయారు. ముందుండి నడిపించే వారు లేకపోవడంతో ద్వితియ శ్రేణి నాయకులు, కార్యకర్తలు సైలెంట్ అయ్యారు. టీడీపీకి బలమైన పట్టున్న విజయవాడ, గుంటూరు ఒంగోలు, ఏలూరు వంటి ప్రాంతాల్లో కూడా పెద్దగా ఆ పార్టీ వర్గాలు బయటకు రాలేకపోయాయి.

చంద్రబాబు నాయుడును గత శనివారం తెల్లవారుజామున ఏపీ సిఐడి అదుపులోకి తీసుకుంది. హెలికాప్టర్‌లో విజయవాడ తరలించేందుకు ఏర్పాట్లు చేసినా రోడ్డు మార్గంలోనే వస్తానని బాబు పట్టుబట్టడంతో 12గంటలకు పైగా ప్రయాణించి విజయవాడ చేరుకున్నారు. ఈ మార్గంలో నాలుగైదు చోట్ల మినహా పెద్దగా పోలీసులకు ప్రతిఘటన ఎదురు కాలేదు. చంద్రబాబును కుంచనపల్లిలోని సిట్ కార్యాలయానికి తరలించిన తర్వాత కొన్ని గంటల పాటు నాలుగైదు వందల మంది కార్యకర్తలు మాత్రమే అక్కడ ఆందోళనకు దిగారు. టీడీపీకి ఉన్న ఫాలోయింగ్‌కు జనం పోటెత్తాల్సి ఉన్నా అలా జరగలేదు. హైవే మీద వెళ్లే వారు మినహా అప్పుడు కూడా పెద్దగా టీడీపీ శ్రేణులు ఆందోళనల్లో కనిపించలేదు. విజయవాడ కోర్టు కాంప్లెక్స్ దగ్గర కూడా అదే పరిస్థితి కనిపించింది. నాయకులు ఇళ్ల నుంచి బయటకు రాకపోవడంతో కార్యకర్తలు చల్లారిపోయారు. ముఖ్యమైన కొద్దిపాటి నాయకులు మినహా కోర్టు దగ్గర కూడా ప్రశాంతంగానే గడిచింది.చంద్రబాబును అరెస్ట్ చేస్తే కార్యకర్తలు రగిలిపోయి రోడ్డెక్కుతారని భావించారు. నిజానికి టీడీపీ కార్యకర్తల్లో ఆవేశంతో ఉన్నా వాళ్లను సరైన మార్గంలో నడిపించే నాయకుడు కనిపించడం లేదు. చంద్రబాబు తప్ప టీడీపీలో మరో నాయకుడు లేకపోవడమే దీనికి కారణం. చంద్రబాబు తర్వాత స్థానం ఎవరిదనే ఆలోచన వస్తే కనుచూపు మేరలో మరో నాయకుడు లేరు. పార్టీని ఒక్కతాటిపై నడిపించే శక్తి కనిపించడం లేదు. బాబు అరెస్ట్‌తో ఆయన కుమారుడు లోకేష్ పాదయాత్రకు బ్రేకులు పడ్డాయి. జైలు నుంచి చంద్రబాబును విడిపించడం మీదే కుటుంబ సభ్యుల దృష్టి ఉంది. ఏపీలో ఏ క్షణానైనా ఎన్నికలు రావొచ్చని ప్రచారం జరుగుతోంది. ముందస్తు ఎన్నికలు, జమిలీ ఎన్నికలు రావొచ్చని రకరకాల కథనాలు ప్రచారంలో ఉన్నాయి. పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లోనే దీనిపై నిర్ణయం ఉంటుందని భావిస్తున్నారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతో పాటే పార్లమెంటు ఎన్నికలు జరుగుతాయని ఓ ప్రచారం జరుగుతుంటే, అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సిన రాష్ట్రాల్లో ఎన్నికలు వాయిదా వేసి ఒకేసారి జమిలీఎన్నికలు నిర్వహిస్తారని మరో ప్రచారం జరుగుతోంది. పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో దీనిపై స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయిఎన్నికలను దృష్టిలో ఉంచుకునే చంద్రబాబును అరెస్ట్ చేయడానికి ఇదే సరైన సమయం అని జగన్ భావించారనే ప్రచారం ఉంది. కేంద్ర రాజకీయాలను ఒంటి చేత్తో నడిపించానని చెప్పుకునే చంద్రబాబును మూడ్రోజులుగా రాజమండ్రి సెంట్రల్ జైలుకు పరిమితం చేశారు. ఎంత కాలంలో జైల్లో ఉంటారనే దానిపై కూడా క్లారిటీ లేదు. ఐపిసి సెక్షన్ 409 ప్రయోగం ద్వారా చంద్రబాబుకు వెంటనే బెయిల్ రాకుండా వ్యూహాత్మకంగా వ్యవహరించారు. మరో రెండు కేసుల్లో కస్టడీ కోరుతూ సిఐడి పిటిషన్లు వేసింది. వాటిలో కూడా చంద్రబాబును నిందితుడిగా పరిగణించాలని కోరింది. ఏసీబీ ప్రత్యేక కోర్టు అందుకు అనుమతిస్తే ఇప్పట్లో బెయిల్ రాదు. ఒక కేసులో బెయిల్ వచ్చినా మరో కేసులో రిమాండ్ కొనసాగించవచ్చు. దీంతో పాటు ఆయనపై మరిన్ని కేసులు నమోదయ్యే అవకాశాలు లేకపోలేదు. అంతిమంగా వీలైనంత ఎక్కువ కాలం చంద్రబాబు జైల్లోనే ఉంటారు.ఎన్నికల సమీపిస్తున్న సమయంలో చంద్రబాబు జైల్లో ఆ ప్రభావం ఖచ్చితంగా పార్టీపై ఉంటుంది. టీడీపీ భావించినట్లు ఆ పార్టీకి సానుభూతి దక్కడం కంటే పార్టీ క్యాడర్‌ను ఒక్కటిగా ఉంచడం కష్టం అవుతుంది.తెలుగుదేశం పార్టీలో ఎలక్షన్ మేనేజ్మెంట్ మొత్తం చంద్రబాబు కనుసన్నల్లోనే జరుగుతుంది. అభ్యర్థుల ఎంపిక నుంచి ఎన్నికల ఖర్చు వరకు ఆయన చూసుకుంటారు. ఇప్పుడు ఆ బాధ్యతలు ఎవరివనే సందేహం తలెత్తుతుంది.మరోవైపు అవినీతి కేసుల్లో మాజీ మంత్రి నారా లోకేష్‌ను కూడా జైలుకు పంపుతారని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. చంద్రబాబు, లోకేష్ ఇద్దరు జైలుకు వెళితే ఆ పార్టీని ఎవరు కాపాడలేరన్నది జగన్ వ్యూహంగా చెబుతున్నారుఇప్పటి వరకు జగన్మోహన్ రెడ్డిని.. జైలు పక్షి, లక్ష కోట్ల అవినీతి, సిబిఐ కేసులు అంటూ విమర్శించిన టీడీపీకి ఇకపై అలా విమర్శించే అవకాశం లేకుండా పోతుంది. వీటన్నింటికంటే ముఖ్యంగా టీడీపీని దెబ్బతీస్తే తప్ప ఏపీలో బీజేపీ బలపడే అవకాశాలు లేవనే విషయాన్ని ఆ పార్టీ గ్రహించిందని చెబుతున్నారు. ఏపీలో నంబర్ టూ స్థానానికి రావాలని 2019



నుంచి బీజేపీ చేయని ప్రయత్నాలు లేవు. పార్టీ అధ్యక్షుల్ని మార్చినా పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదు.ఏపీలో ఎప్పటికైనా సొంతంగా ఎదగాలనే బీజేపీ అకాంక్ష నెరవేరాలంటే దానికి బలమైన ప్రత్యర్థి టీడీపీయే అవుతుంది. ఈ నేపథ్యంలోనే చంద్రబాబు విషయంలో బీజేపీ అగ్రనేతలెవరు జోక్యం చేసుకున్నట్లు కనిపించడం లేదు.చంద్రబాబు విషయంలో ఇతర ప్రాంతీయ పార్టీల నాయకులు కూడా స్పందించడం లేదు. 2019లో కాంగ్రెస్‌తో జట్టు కట్టి ఎన్నికల్లో ఓటమి తర్వాత వారికి గుడ్‌బై చెప్పేశారు. బీజేపీకి దగ్గరయ్యేందుకు నాలుగేళ్లుగా రకరకాల ప్రయత్నాలు చేశారు. అవేమి పెద్దగా ఫలించలేదు. అటు ఎన్డీఏ కూటమికి, ఇటు ఇండియా కూటమికి కాకుండా పోయారు.బాబు అరెస్టైన నాలుగు రోజుల తర్వాత రకరకాల ప్రయత్నాల తర్వాత ఒకరిద్దరు ప్రాంతీయ పార్టీల నాయకులు తమ స్పందన తెలిపారు. కక్ష రాజకీయాల్లో బాబును అరెస్ట్ చేశారని ఎస్పీ, తృణమూల్ కాంగ్రెస్, జేడీయూ వంటి పార్టీలు విమర్శించాయి. ప్రస్తుత పరిస్థితుల్లో చంద్రబాబు ఏ పక్షం నుంచి రాజకీయంగా కూడా మద్దతు లభించదనే అంచనాతోనే జగన్ టైమ్ చూసి దెబ్బ కొట్టినట్టు చెబుతున్నారుఎన్నికలు ఇప్పటికిప్పుడు ముంచుకొచ్చినా, షెడ్యూల్ ప్రకారం జరిగినా ప్రధాన ప్రతిపక్షం పోటీలో నిలిచే పరిస్థితే లేకుండా చేయాలన్నది జగన్ వ్యూహంగా చెబుతున్నారుచంద్రబాబు అరెస్ట్‌తో సొంత పార్టీ నాయకులకు కూడా జగన్ పరోక్షంగా ఓ మెసేజ్ ఇచ్చారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ధిక్కార స్వరాలు వినిపిస్తున్న నాయకులకు వార్నింగ్ ఇచ్చినట్లైంది. పార్టీ గీత దాటే వారికి ఫ్యూచర్ ఉండదనే సందేశాన్ని పంపినట్లైంది.ఇప్పటికే వైసీపీని వీడి ఉండవల్లి శ్రీదేవి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, ఆనం రామనారాయణ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వంటి వారు టీడీపీలో చేరిపోయారు. ఎన్నికల్లో టిక్కెట్ రాకపోతే పార్టీ మారాలనే ఆలోచనలో మరికొందరు ఉన్నారు. పిల్లి సుభాష్ చంద్రబోస్, బాలినేని శ్రీనివాస రెడ్డి వంటి నాయకులు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు వ్యవహారంతో అసమ్మతి గళాలన్నింటికి చెక్ పెట్టేసినట్టేనని చెబుతున్నారు.

# వైసీపీ గూటికి నెల్లూరు మేయర్ స్రవంతి

**నెల్లూరు, సెప్టెంబర్ 14**:

శ్రీధరన్న ఆదేశిస్తే మేయర్ పదవికి కూడా రాజీనామా చేస్తా..” గతంలో ఆయన వైసీపీకి దూరమైనప్పుడు మేయర్ స్రవంతి చెప్పిన మాటలివి. అక్కడ సీన్ కట్ చేస్తే, ఇప్పుడు ఆ అన్నకే ఆమె షాకిచ్చారు. వైసీపీ వైపు వచ్చేస్తున్నారు. ఈరోజు నెల్లూరు మేయర్ స్రవంతి, ఆమె భర్త జయవర్దన్ తాడేపల్లిలో వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డిని కలిశారు. వైసీపీలోనే ఉంటామని చెప్పారు. స్టూడెంట్ లీడర్ గా ఉన్న జయవర్ధన్ నెల్లూరు రూరల్ వైసీపీలో క్రియాశీలంగా ఉండేవారు. నెల్లూరు మేయర్ పదవి ఎస్టీ మహిళకు రిజర్వ్ కావడంతో ఆయన భార్య స్రవంతి రాజకీయ అరంగేట్రం చేశారు. రూరల్ నుంచి ఆమె గెలుపొంది మేయర్ అయ్యారు. స్రవంతి మేయర్ కావడం వెనక రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మంత్రాంగం బాగా పనిచేసింది. ఆ అభిమానంతోనే మేయర్ దంపతులు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డితో పాటు వైసీపీ నుంచి బయటకొచ్చారు. కానీ అధికారికంగా పార్టీకి రాజీనామా చేయలేదు. టీడీపీ అధికారిక కార్యక్రమాల్లో మాత్రం పాల్గొంటున్నారు. ఈ క్రమంలో ఇటీవల నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ చక్రం తిప్పారు. మేయర్ దంపతులను తిరిగి వైసీపీ వైపు తీసుకు రావడంలో సక్సెస్ అయ్యారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నెల్లూరు రూరల్ టీడీపీ ఇన్ ఛార్జ్ గా నియమితులైన తర్వాత నిర్వహించిన టీడీపీ మహాశక్తి కార్యక్రమాల్లో కూడా మేయర్ స్రవంతి చురుగ్గా పాల్గొన్నారు. అయితే ఇటీవల నెల్లూరుకు వచ్చిన మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన తర్వాత సీన్ రివర్స్ అయింది. ఆదిమూలపు సురేష్ ఆమెకు రాజకీయ ఉపదేశం చేశారు. మేయర్ పదవిలో ఉంటూ, టీడీపీలో ఉండటం సరికాదన్నారు. అధికార పార్టీ మేయర్ గా ఇంకా ఏడాది టైమ్ ఉందని, ఇలాంటి టైమ్ లో ఆ హోదాని వదిలిపెట్టడం సరికాదన్నారు. ఆయన మాటలతో మేయర్ దంపతులు ఆలోచనలో పడ్డారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి కోటరీలో ఉండటం వల్ల వచ్చిన ఉపయోగమేమీ లేదనుకున్నారు. అవసరమైతే.. రేపు టీడీపీ గెలిస్తే ఎలాగూ ప్లేటు ఫిరాయించడానికి ఛాన్స్ ఉంటుందని అనుకున్నారు. అందుకే ఇప్పుడు వైసీపీవైపు తిరిగి వచ్చేస్తున్నారు. వాస్తవానికి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే వైసీపీకి దూరమైన తర్వాత కార్పొరేటర్లంతా టీడీపీవైపు వచ్చేస్తారని అనుకున్నారు. కానీ మొదటిరోజే కొంతమంది ఆయనకు హ్యాండిచ్చారు. బిల్లులు రావాల్సి ఉందని, అవి క్లియర్ చేసుకున్న తర్వాత ఆయనవైపు వస్తామని సర్దిచెప్పారు. కానీ రోజులు గడుస్తున్నా వారు ఇటువైపు రాలేదు. కోటంరెడ్డి స్వయంగా సహాయం చేసి, రాజకీయంగా పెంచి పోషించినవారు కూడా ఆయనకు హ్యాండిచ్చారు. ఆదాల వైపు సర్దుకున్నారు. ఇప్పుడు మేయర్ స్రవంతి కూడా కోటంరెడ్డి వర్గం నుంచి దూరంగా జరగడం ఆయనకు పెద్ద షాకేనని చెప్పాలి. అయితే పోలింగ్ వ్యవహారానికి వచ్చే సరికి మేయర్ వర్గం కోటంరెడ్డి వైపు ఉన్నా లేకపోయినా ఒకటే అని చెప్పుకోవాలి. మేయర్ వర్గం కోటంరెడ్డి వైపు లేకపోయినా.. రూరల్ లో ఆయనకు తగ్గే ఓట్ల శాతం పెద్దగా ఉండదు. కాకపోతే మేయర్ కూడా తనవైపే ఉన్నారు అని ఇన్నాళ్లూ కోటంరెడ్డి చెప్పుకున్నారు. ఇప్పుడు ఆ ఛాన్స్ లేకుండా పోయింది. దీనిపై ఇంకా కోటంరెడ్డి వర్గం స్పందించలేదు. అటు మేయర్ వర్గం కూడా అధికారికంగా తాము టీడీపీకి దూరమవుతున్నామని స్పష్టం చేయలేదు. కానీ టీడీపీ కార్యక్రమాలకు హాజరు కావట్లేదు. చంద్రబాబు అరెస్ట్ తర్వాత అస్సలు స్పందించలేదు. పైగా ఈరోజు తాడేపల్లిలో సజ్జలను కలవడంతో నెల్లూరు మేయర్ తిరిగి వైసీపీ గూటికి చేరుకున్నారనే విషయం స్పష్టమైంది.

# అప్రూవర్లు సరే... నిందితులసంగతేంటీ

**హైదరాబాద్ , సెప్టెంబర్ 14:**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కీలక మలుపులు తిరుగుతోంది. వరుసగా ఒకరి తర్వాత ఒకరు అప్రూవర్లుగా మారుతున్నారు. ముఖ్యంగా సౌత్ లాబీలో సీబీఐ, ఈడీ గుర్తించిన నిందితుల్లో ఒక్క కల్వకుంట్ల కవిత తప్ప దాదాపుగా అందరూ అప్రూవర్లు అయ్యారు. అంటే.. ఒక్క కవిత మాత్రమే నిందితురాలిగా మిగిలారు. ఈ మొత్తం వ్యవహారంలో కవిత పూర్తిగా ఇబ్బందుల్లో పడబోతున్నారా లేకపోతే.. కీలకమైన మార్పులు ఏమైనా జరగబోతున్నాయా అన్నది తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశమవుతోంది.ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరుణ్ రామచంద్ర పిళ్లై కూడా అప్రూవర్ గా మారారు. ఈడీకి వాంగ్మూలం ఇచ్చారు. ఈయన కవిత తరపున బినామీగా వ్యవహారం చారని ఈడీ చెబుతోంది. ఆయన కూడా గతంలో తాను కవిత బినామీనేనని అంగీకరంచారు. తర్వాత తన వాంగ్మూలాన్ని వెనక్కి తీసుకుంటానన్నారు. మళ్లీ ఇప్పుడు పూర్తిగా మనసు మార్చుకుని అప్రూవర్ గా మారారు. కవిత మద్యం బినామీ వ్యాపారం మొత్తం పిళ్లై పేరు మీదుగా సాగిందని ఈడీ, సీబీఐ చెబుతున్నాయి. ఇప్పటికే ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, శరత్ చంద్రారెడ్డి కూడా అప్రూవర్లు అయ్యారు. వారిద్దరూ సౌత్ లాబీ నుంచి కీలకం. ఇక కవిత ఆడిటర్ గా పని చేసిన బుచ్చిబాబు కూడా అప్రూవర్ అయ్యారని చెబుతున్నారు. ఆయన దగ్గర నుంచి ఇటీవల స్టేట్ మెంట్లు కూడా మళ్లీ తీసుకున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో సౌత్ లాబీ పేరుతో ఉన్న గ్రూపులో ఈడీ, సీబీఐ ఉదహరించిన వారంతా అప్రూవర్లుగా మారారు. వ్యాపారం చేసినట్లుగా చెబుతున్న వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఆయన కుమారుడు మాగుంట రాఘవరెడ్డి, వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అల్లుడి సోదరుడు శరత్ చంద్రారెడ్డి కూడా చాలా రోజుల పాటు జైల్లో ఉండి.. బెయిల్ తెచ్చుకుని అప్రూవర్లుగా మారారు. అప్రూవర్లుగా మారడం అంటే.. తాము స్కాం చేశామని అంగీరించి.. నిజాలు చెప్పడమే. ఎప్పుడు ఎక్కడ ఎలాంటి స్కాంకు పాల్పడ్డారో వారు చెబుతారు. దాని ప్రకారం ఇతర నిందితులు మునిగిపోతారు. ఇక్కడ ఒక్క కల్వకుంట్ల కవిత మాత్రమే అప్రూవర్ కాలేదు. దీంతో ఆమె ఒక్కరినే అందరూ కలిసి టార్గెట్ చేస్తున్నారా అన్న అనుమానం రాజకీయవర్గాల్లో వ్యక్తమవుతోంది. ఢిల్లీ లిక్కర్ స్కాం విషయంలో తదుపరి పరిణామాలు ఎలా ఉంటాయన్నది చర్చనీయాంశంగా మారింది. కల్వకుంట్ల కవితను టార్గెట్ చేసుకుని ఈ అప్రూవర్ పిటిషన్లను అంగీకరిస్తూంటే మాత్రం.. తెలంగాణ ఎన్నికలకు ముందు సంచలన పరిణామాలు చోటు చేసుకునే అవకాశం ఉందన్న వాదన వినిపిస్తోంది. గతంలోనే ఢిల్లీ విచారణ సమయంలోనే ఈడీ కవితను అరెస్ట్ చేస్తుందన్న ప్రచారం జరిగింది. కానీ తర్వాత అరెస్టు లాంటివి.. తదుపరి విచారణలు లాంటివి ఏమీ చేయేలదు. మళ్లీ ఇప్పుడే కేసులో కదలిక వస్తోంది. ఎలాంటి పరిణామాలు జరిగినా రాజకీయంగా సంచలనం సృష్టించడం ఖాయమన్న వాదన వినిపిస్తోంది.

# ఇక సిగ్నల్స్ వద్ద నో వెయిటింగ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 14**

హైదరాబాద్ నగరంలో రోజు రోజుకు ట్రాఫిక్ రద్దీ పెరుగుతున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వం ఎన్ని ఫ్లైఓవర్లు కట్టినా.. ఎన్ని స్కైవేలు నిర్మించినా.. రద్దీ మాత్రం తగ్గటం లేదు. సిగ్నళ్ల వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ కీలక నిర్ణయం తీసుకుంది. వాహనాల రాకపోకల ఆధారంగా సిగ్నళ్లు మారే లేటెస్ట్ టెక్నాలజీ వినియోగంపై దృష్టిపెట్టాలని నిర్ణయం తీసుకుంది.ఇప్పటికే అందుబాటులో ఉన్న సాంకేతిక సిగ్నలింగ్ సిస్టంలో మరిన్ని మార్పులు చేయాలని భావిస్తోంది. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఇంజనీర్ ఇన్ చీఫ్ (ఇఔఅ) జియావుద్దీన్, ట్రాఫిక్ పోలీస్ అదనపు కమి షనర్ సుధీర్ బాబు, ఎలక్ట్రిసిటీ విభాగం అధికారులతో జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ మంగళవారం సమావేశమయ్యారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆటోమేటెడ్ ట్రాఫిక్ సిస్టమ్ కంట్రోల్ (యీఅ), పెలికాన్ సిగ్నళ్లు 404 ఉన్నాయి. ఏటీఎస్‌సీలో భాగంగా ప్రస్తుతం మూడు రకాలుగా సిగ్నళ్లు పని చేస్తున్నాయి. ఏ వైపు ఎన్ని సెకన్లు సిగ్నల్ వేయాలనేది (ఫిక్స్ మోడ్) ఒకటైతే.. వెహికల్ యాక్టివేటెడ్ కంట్రోల్ (ఎంఅ), మాన్యువల్ మోడల్‌లో సిగ్నలింగ్ వ్యవస్థ పని చేస్తుంది. నగరంలో ఆయా మార్గాల్లో ట్రాఫిక్ రద్దీని బట్టి పోలీసులు ఒక్కో మోడ్ వినియోగిస్తుంటారు.అయితే ఫిక్స్ మోడ్‌లో భాగంగా వాహనాల రాకపోకలతో సంబంధం లేకుండా నిర్ణీత సమయం రెడ్, గ్రీన్ సిగ్నళ్లు ఉంటాయి. ఒక్కో సారి ఆ మార్గంలో వాహనాల రద్దీ లేకపోయినా.. ఆ మార్గంలో గ్రీన్ సిగ్నల్ ఉంటుంది. దీంతో ఇతర వైపులా ఉన్న వాహనదారులు తమకు గ్రీన్ స్నిగల్ పడే వరకు వేచి చూడాల్సి వస్తుంది. ఇక నుంచి అలా వేచి చూడాల్సిన పని లేదు. వాహనాల రాకపోకల ఆధారంగా సిగ్నళ్లు మారే వీఏసీ మోడ్ వినియోగంపై దృష్టి సారించాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ విధానంలో నిర్ణీత సమయం గ్రీన్ సిగ్నల్ పడుతుంది. ఆ మార్గంలో ఎలాంటి వెహికల్స్ రానిపక్షంలో ఆటోమేటిక్‌గా రెడ్ సిగ్నల్ పడుతుంది. ఆ వెంటనే మిగిలిన వైపు గ్రీన్ సిగ్నల్ పడుతుంది. దీంతో సిగ్నళ్ల వద్ద ఎక్కువ సేపు వేచి చూడకుండా వెళ్లిపోవచ్చు. ఈ విధానం ద్వారా జర్నీ సమయం తగ్గడంతోపాటు.. ప్రమాదాలకూ ఆస్కారం ఉండదని అధికారులు చెబుతున్నారు.అదే విధంగా రోడ్డుదాటే

# దర్యాప్తు కు కవిత హాజరు కావాల్సిందే

### తప్పు చేసినవారు జైలుకు వెళ్లాల్సిందే

**హైదరాబాద్**

ఎమ్మెల్సీ కవిత ఈడీ నోటీసులపై ఈటెల రాజేందర్ స్పందించారు. చట్టం ఎవరికీ చుట్టం కాదనీ.. అధికారులను మేనేజ్ చేయటం తాత్కాలికమేనన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసినా.. చట్టం తన పని తాను చేసుకుంటూ వెళ్తుందని హాట్ కామెంట్స్ చేసారు. ప్రభుత్వ దర్యాప్తు సంస్థలకు కవిత హాజరు కావాల్సిందేనని.. తప్పు చేసిన వారు ఎవరైనా జైలుకే వెళ్లాల్సిందే అంటూ ఈటెల కీలక వ్యాఖ్యలు చేశారు.

## మ్యాడ్’ నుంచి మొదటి పాట ‘ప్రౌడ్సే’ విడుదల

ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మునుపెన్నడూ చూడని తరహాలో యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ‘మ్యాడ్’తో అలరించడానికి సిద్ధమవుతోంది. సూర్యదేవర నాగ వంశీ సమర్పిస్తున్న ఈ సినిమాతో సూర్యదేవర హారిక నిర్మాతగా పరిచయమవుతున్నారు.ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పై సాయి సౌజన్య ఈ చిత్రానికి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ వినోదాత్మక చిత్రంలో నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్, శ్రీ గౌరీ ప్రియా రెడ్డి, అనంతిక సనీల్‌కుమార్, గోపికా ఉద్యాన్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.ధమాకా వంటి బ్లాక్ బస్టర్ ఆల్బమ్ అందించిన భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. మ్యాడ్ సినిమా నుంచి సెప్టెంబర్ 14న “ప్రౌడ్సే బోలో ఐ యామ్ సింగిల్” అనే సింగిల్స్ గర్వించదగిన గీతాన్ని విడుదల చేసింది చిత్ర బృందం.ఈ పాట జీవితంలో మింగిల్ కాకుండా.. సింగిల్ గా సంతోషంగా, గర్వంగా ఎలా ఉండవచ్చో ప్రధాన పాత్రలకు వివరిస్తున్నట్టుగా సాగింది. ‘ప్రౌడ్సే బోలో ఐ యామ్ సింగిల్’ పాట సంగీతం ఎవరితోనైనా కాలు కదిపించేలా ఉంది. ఇక సాహిత్యం యువత మెచ్చేలా.. ముఖ్యంగా లింగభేదాలు లేకుండా ప్రతి యొక్క సింగిల్ ని కట్టిపడేసేలా ఉంది. ఈ చిత్రంతో కళ్యాణ్ శంకర్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. షామ్‌దత్ సైనుద్దీన్, దినేష్ కృష్ణన్ బి ఛాయాగ్రాహకులుగా వ్యవహరిస్తున్నారు. నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ‘ప్రౌడ్సే బోలో ఐ యామ్ సింగిల్’ పాట ప్రేక్షకుల్లో, ముఖ్యంగా యువతలో సినిమా చూడాలనే ఆసక్తిని రెట్టింపు చేసేలా ఉంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.



తారాగణం ు సాంకేతిక నిపుణుల వివరాలు:


తారాగణం: నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్, శ్రీ గౌరీ ప్రియా రెడ్డి, అనంతిక సనీల్ కుమార్, గోపికా ఉద్యన్, రఘుబాబు, రచ్చ రవి, మురళీధర్ గౌడ్, విష్ణు, అంతోనీ, శ్రీకాంత్ రెడ్డి

## ‘డెవిల్’నుంచి మాయే చేసే..’ సెప్టెంబర్ 19న సాంగ్ విడుదల

వైవిధ్యమైన సినిమాలను చేస్తూ తనదైన గుర్తింపు సంపాదించుకున్న టాలీవుడ్ హీరో నందమూరి కళ్యాణ్ రామ్. ఆయన కథానాయకుడిగా నటిస్తోన్న లేటెస్ట్ పీరియాడిక్ స్పై థ్రిల్లర్ ‘డెవిల్’. ‘ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్’ ట్యాగ్ లైన్. టైటిల్ వింటుంటేనే కథానాయకుడు సినిమాలో విలన్స్‌ను ఏ రేంజ్‌లో ఓ ఆటాడుకుంటాడనే విషయం స్పష్టమవుతుంది. యాక్టర్‌గా నందమూరి కళ్యాణ్ రామ్‌లోని ఓ కొత్త కోణాన్ని ఎలివేట్ చేయనుందనే విషయం స్పష్టమవుతుంది.

రీసెంట్‌గా విడుదలైన ‘డెవిల్’ టీజర్‌తో ఈ సినిమాపై అప్పటికే ఉన్న అంచనాలు మరింతగా పెరిగాయి. నవంబర్ 24న ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి ‘మాయే చేసే..’ అనే పాటను సెప్టెంబర్ 19న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తెలియజేశారు. ఐకాన్ మ్యూజిక్ నుంచి ఈ సినిమా పాటలను విడుదల చేస్తున్నారు.

అభిషేక్ నామా ‘డెవిల్’ మూవీని డైరెక్ట్ చేస్తూ నిర్మించారు. సినిమా కోసం అందరూ ఎంత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారో తెలుసు. ఈ చిత్రంలోని పాటలు ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేస్తుంది. అందులో నుంచి ‘మాయే చేసే..’ పాటను సెప్టెంబర్ 19న విడుదల చేస్తున్నాం. ఇది ప్రారంభం మాత్రమేనని, ప్రేక్షకులకు ఈ మూవీ మంచి మ్యూజికల్ జర్నీని మరుపురాని అనుభూతినిస్తుందని మేకర్స్ తెలిపారు. ప్రముఖ సింగర్ సిద్ శ్రీరామ్ పాడిన ఈ పాటకు హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతాన్ని అందించారు. సత్య ఆర్.వి పాటను రాశారు.



నందమూరి కళ్యాణ్ రామ్, సంయుక్త అద్భుతమైన పెర్ఫామెన్స్ చేశారు. ఇద్దరి మధ్య కెమిస్ట్రీ, సినిమా కథ, కథనం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఎన్నో మంచి చిత్రాను మనకు అందించిన అభిషేక్ పిక్చర్స్ సంస్థ ఈ సినిమాను రూపొందిస్తోంది. శ్రీకాంత్ విస్సా ఈ చిత్రానికి మాటలు, స్క్రీన్ ప్లే, కథను అందించారు. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీత సారథ్యం వహిస్తుండగా సౌందర్ రాజన్ సినిమాటోగ్రాఫర్‌గా వర్క్ చేశారు. గాంధీ నడికుడికర్ ఈ సినిమాకు ప్రొడక్షన్ డిజైనర్‌గా బాధ్యతలను నిర్వహించారు. తమ్మిరాజు ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు.

ఏ ఫిల్మ్ బై అభిషేక్ పిక్చర్స్

నటీనటులు: నందమూరి కళ్యాణ్ రామ్, సంయుక్త తదితరులు

## అక్టోబర్ 6న ముత్తయ్య మురళీధరన్ బయోపిక్ ‘800’ విడుదల



లెజెండరీ క్రికెటర్, టెస్ట్ క్రికెట్ చరిత్రలో 800 వికెట్లు తీసిన ఏకైక బౌలర్, శ్రీలంకన్ ఆఫ్ స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్ జీవితం ఆధారంగా తెరకెక్కిన బయోపిక్ ‘800’. ఎంఎస్ శ్రీపతి దర్శకత్వం వహించారు. మురళీధరన్ పాత్రలో ‘స్లమ్‌డాగ్ మిలియనీర్’ ఫేమ్ మధుర్ మిట్టల్, మదిమలర్ పాత్రలో మహిమా నంబియార్ నటించారు. మూవీ ట్రైన్ మోషన్ పిక్చర్స్ పతాకంపై వివేక్ రంగాచారి నిర్మించారు. ఈ సినిమా ఆలిండియా థియేట్రికల్ హక్కులను ప్రముఖ నిర్మాత, శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణప్రసాద్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. వచ్చే నెల 6న చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకు రానున్నట్లు ఆయన వెల్లడించారు.

శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ “అక్టోబర్ 6న ప్రపంచవ్యాప్తంగా తమిళ, తెలుగు, హిందీ భాషల్లో ‘800’ విడుదల చేస్తున్నాం. ఇటీవల క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ ముఖ్య అతిథిగా హాజరైన కార్యక్రమంలో విడుదల చేసిన ట్రైలర్ అద్భుతమైన స్పందన అందుకుంది. క్రికెట్ మాత్రమే కాకుండా ముత్తయ్య మురళీధరన్ గారి బాల్యం నుంచి జరిగిన అంశాలు చూపించడంతో ప్రేక్షకులకు సినిమాపై మరింత ఆసక్తి కలిగింది. క్రికెట్ ప్రేమికులతో పాటు ప్రేక్షకులు అందరినీ ఆకట్టుకునే హ్యూమన్ ఎమోషన్స్ ఉన్న చిత్రమిది” అని చెప్పారు.

ముత్తయ్య మురళీధరన్ మాట్లాడుతూ “నా బయోపిక్ తీస్తానని శ్రీపతి వచ్చినప్పుడు నాకు ఇష్టం లేదు. అతను పట్టు వీడలేదు. శ్రీలంక వచ్చాడు. రెండు సంవత్సరాలు స్క్రిప్ట్ వర్క్ చేశాడు. అతని కమిట్మెంట్, కథను రాసిన తీరు చూసి ఓకే చెప్పా. కరోనా వల్ల సినిమా చిత్రీకరణ ఆలస్యమైంది. ప్రజలంతా సినిమా చూస్తారని ఆశిస్తున్నా. సినిమా విడుదల చేస్తున్న శ్రీదేవి మూవీస్ శివలెంక కృష్ణప్రసాద్ గారికి థాంక్స్” అని చెప్పారు. ముత్తయ్య మురళీధరన్ జీవితంలో ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించినప్పటికీ వినమ్రంగా ఉంటాడని, అతని జీవితం గురించి అందరూ తెలుసుకోవాలని ‘800’ ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సచిన్ టెండూల్కర్ వ్యాఖ్యానించారు. బుకర్ ప్రైజ్ (2022) పురస్కార గ్రహీత షెహన్ కరుణతిలకతో కలిసి చిత్రదర్శకుడు ఎంఎస్ శ్రీపతి ‘800’ స్క్రిప్ట్ రాశారు.

మధుర్ మిట్టల్, మహిమా నంబియార్, నరెన్, నాజర్, వేల్ రామమూర్తి, రిత్విక, వడివుక్కరసి, అరుల్ దాస్, హరి కృష్ణన్, శరత్ లోహితశ్వ నటిస్తున్న ఈ చిత్రానికి ఎడిటర్ : ప్రవీణ్ కెఎల్, సినిమాటోగ్రఫీ : ఆర్.డి. రాజశేఖర్, మ్యూజిక్ : జిబ్రాన్, రచన ు దర్శకత్వం : ఎంఎస్ శ్రీపతి.

## ‘ఉస్తాద్ భగత్ సింగ్’ - నాన్ స్టాప్ పవర్ ప్యాక్డ్ షెడ్యూల్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, హరీష్ శంకర్ ల సక్సెస్ ఫుల్ కాంబినేషన్ లో రాబోతున్న మోస్ట్ ఎవెయిటింగ్ అండ్ క్రేజీ ప్రాజెక్ట్ ‘ఉస్తాద్ భగత్ సింగ్’ హైదరాబాద్ లో నాన్ స్టాప్ పవర్ ప్యాక్డ్ షెడ్యూల్ తో సాగుతోంది. మేకర్స్ రెండు వర్కింగ్ స్టిల్స్‌ను విడుదల చేయడం ద్వారా డబుల్ ట్రీట్ ని అందించారు.ఈ పోస్టర్లలో పవన్ కళ్యాణ్ ఖాకీ డ్రెస్ లో బ్లాక్ షేడ్స్ తో మ్యాచో గా కనిపిస్తున్నారు. ఒక పోస్టర్‌లో దర్శకుడు హరీష్ శంకర్‌తో సీరియస్‌గా మాట్లాడుతున్నట్లు కనిపిస్తుండగా, మరొక పిక్చర్ లో సెట్‌లో ఫెరోషియస్ గా నడుచుకుంటూ వస్తున్నట్లు కనిపించారు.మైత్రీ మూవీ మేకర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ శ్రీలీల ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తోంది.అయనంక బోస్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు. ఎడిటింగ్ ఛోటా కె ప్రసాద్. స్టంట్ డైరెక్టర్ ద్వయం రామ్-లక్ష్మణ్ మాస్టర్స్ యాక్షన్ కొరియోగ్రఫీ చేస్తున్నారు.

తారాగణం: పవన్ కళ్యాణ్, శ్రీలీల, అశుతోష్ రానా, నవాబ్ షా, కేజీఎఫ్ ఫేమ్ అవినాష్, గౌతమి, నర్రా శ్రీను, నాగ మహేష్, టెంపర్ వంశీ

Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950